ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
మంగళవారం 17, మార్చి 2026 16 పేజీలు


2వ పేజీలో...

## భక్తుల సేవలో ప్రభుత్వం నినాదంతో సేవలు

- రాములోరి కల్యాణానికి సీఎం రాక...
- సీఎం పర్యటనకు భారీ ఏర్పాట్లు చేయాలని ఆదేశం
- మంత్రి తుమ్మలతో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ భేటీ

**భద్రాద్రి ఆలయ పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన**

కొత్తగూడెం, మార్చి 16 ప్రభాతవార్త:



ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ : పేదవాడు 50 గజాల స్థలంలో చిన్న గుడిసే వేసుకుంటే ఆగమేగాలమీద వెల్లి కూల్చివేసి వారిని బజారులో నిలుచోపెట్టే రెవిన్యూ అధికారులు ఏకంగా ప్రభుత్వ భూములనే విక్రయి స్తుంటే ఏం చేస్తున్నట్లు... కండ్లముందే ప్రభుత్వ భూములు ఎకరాల్లో అన్యాక్రాంతమవుతున్నాయి.. కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూములను ఎకరాలుగా పంచుకుని విక్రయిస్తు రూ. లక్షలు గడిస్తున్నారు. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతంలో అనుకుంటే పొరపాటే... జిల్లా కేంద్రానికి ఆనుకున్న ఏదులాపురం మున్సిపాలిటీ పరిదిలోని వెంకటగిరి రెవిన్యూ పరిధిలో భూ విక్రయ దందా ఎదేచ్చగా సాగుతుంది. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తికూడా చూడక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రభుత్వ భూమిని అమ్ముకుం టున్న అక్రమ దందాపై వార్తా ప్రత్యేక కథనం..

# ప్రభుత్వ భూమిని గ్రానైట్ అక్రమాలకు అమ్ముకుంటున్న అక్రమార్కులు

## ఎకరాల్లో విక్రయిస్తూ లక్షలు గడిస్తూ దందా..?

2వ పేజీలో...

**చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు....?**





### ఎకరాల్లో విక్రయాలు....?

ఏదులాపురం మున్సిపాలిటి పరిదిలోని వెంకటగిరి రెవిన్యూ పరిధిలో సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది.. అట్టి భూమిలో గతంలో గ్రానైట్ రాళ్ళు తీసేందుకు ప్రభుత్వం లీజుకు ఇచ్చింది. అట్టి లీజు ముగిసిన



2వ పేజీలో...


# ఎకరం పట్టా ఖరీదు రూ.9.60 లక్షలు

- బల్క్ పట్టాల జారీలో రెవిన్యూ లెక్క లేనితనం..
- భూములున్న వారికే బల్క్ అసైని పట్టాలు..
- ఎన్ని ఇచ్చారో లెక్క తెలవదట..
- కారు ఖరీదుకు పట్టా ఇస్తే దోపిడిలో దోచిన మొత్తం ఎంత?

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,ప్రభాతవార్త

రెవిన్యూ శాఖ లో దోపిడీ పై ప్రభాతవార్త సోమవారం ప్రచురించిన కథనం తో పలువురు బాధితులు ప్రభాతవార్త ను ఆశ్రయించారు. పట్టాలు ఇస్తామని ప్రలోభాలకు గురి చేసి అధికారులు జరిపిన దోపిడీ పై ఒక్కొక్కరుగా తమ గోడు వెలిబుచ్చు కుంటున్నారు. ధరణి చట్టం పూర్తిగా లోపాలతో కూడి ఉందని మొదటి నుంచి ఆరోపణలు ఉన్నప్పటికీ దశాబ్దాలుగా ప్రక్షాళన కు నోచుకోని బూజు పట్టిన రెవిన్యూ రికార్డులు ప్రక్షాళన




2లో..

# గ్యాస్.. గుది బండ !

- ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావంతో గ్యాస్ కొరత భయాలు
- గ్యాస్ బుకింగ్‌కు పని చేయని సర్వర్లు
- కమర్షియల్ సిలిండర్ల సరఫరా నిలిపిన ప్రభుత్వం
- మూతపడుతున్న చిరు వ్యాపారులు
- కృత్రిమ కోరత సృష్టిస్తున్న ఏజెన్సీలు
- ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్న అధికారులు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం మన వంటింట్లో గ్యాస్ రూపేనా బాంబు పేలుతున్నట్లు చేస్తుంది. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధం రోజు రోజు కి తీవ్రమవుతున్న కొద్ది ఇక్కడ ప్రజల్లో గ్యాస్ పట్ల భయాందోళనలు రెట్టింపు అవుతున్నాయి. దీంతో పలు



ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లోని పలు హోటళ్లు,రెస్టారెంట్ ల పై దాడులు చేసి అక్రమ సిలిండర్ లను స్వాధీనం చేసుకున్న డిటి విజయ్ బాబు

# ఆశ్రమ హాస్టల్లో.. ఆశ్రమం కరువు



5వ పేజీలో...

- ఆశ్రమ హాస్టల్లో అలజడి అంత వాస్తవము
- బట్టబయలు చేసిన విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థినీలు
- హాస్టల్లోనికి అర్ధరాత్రి అబ్బాయిలు వచ్చి అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు
- నిబంధనలకు విరుద్ధంగా నిర్వాకులు కుటుంబ సమేతంగా బస చేస్తున్నట్లు ఆరోపణలు
- ఇంటి దొంగని ఈశ్వరుడైన పట్టుకోలేడు అన్నట్టుగా మండలంలో విమర్శలు
- ఆశ్రమ హాస్టల్.లో అన్ని నిబంధనలకు విరుద్ధమే

# ప్రభుత్వ భూమిని గ్రానైట్ వ్యర్థాలకు అమ్ముకుంటున్న అక్రమార్కులు...?

మొదటి పేజీ తరువాయి..

కొద్ది సంవత్సరాల నుండి అక్రమార్కులు కన్ను అట్టి క్వారీ భూములపై పడింది. ఇదే అదునుగా బావించిన అక్రమార్కులు ఆప్రాంతంలోని గ్రానైట్ ఫ్యాక్టరీలలోని గ్రానైట్ వ్యర్థాలను పోసేందుకు గ్రానైట్ వ్యాపా రులకు అట్టి భూమిని ఎకరాల్లో విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. ఎకరం సుమారు లక్షల్లో విక్రయిస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ భూమిని మొత్తం లెవల్ చేసి పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేసింది. ఈలోపే అక్రమార్కులు అట్టి భూమిని స్వాదీనం చేసుకోవడం కొసమెరుపు.

### అక్రమార్కులు దందా..?

వెంకటగిరి రెవిన్యూలోని ప్రభుత్వ భూమిని కొందరు అక్రమార్కులు ఓ ముటాగా ఏర్పడి అట్టి ప్రభుత్వ భూమిని తలా కొంతబాగం పంచుకుని విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సుమారు ఒక్కో వ్యక్తి ఒక్కో ఎకరం భూమిని స్వాదీనం చేసుకున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థం అవుతంది. అట్టి భూమిలో గ్రానైట్ వ్యర్థాలు పోసేందుకు ఎకరం భూమిని సుమారు రూ.5 లక్షలపైనే విక్రయించి లక్షలు గడిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ఈ ప్రాంతం లో ఎవరైనా అడుగుపెట్టాలంటే అక్రమార్కుల అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే వారి దందా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవొచ్చు. గ్రానైట్ వ్యర్థాలు పోయాలంటే వారి అనుమతితోనే అక్కడ పోయాలి లేదంటే వారు లారీలను సైతం ధ్వంసం చేస్తారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### ప్రజల అవస్తలు....?

ఈ ప్రాంతంలో అక్రమార్కులు విక్రయిస్తున్న ప్రభుత్వ భూమిలో గ్రానైట్ వ్యర్ధాలు పోసేందుకు వెలుతున్న పెద్ద పెద్ద లారీల వలన స్థానికంగా ఉన్న కాలని ప్రజలు ఇండ్లలో ఉండే పరిస్థితి లేకుండా పోతుందని ఆరోపిస్తున్నారు. నిత్యం వందల సంఖ్యలో లారీలు పెద్ద పెద్ద గ్రానైట్ వ్యర్థాలు తీసుకువెలుతుండటంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ లారీలు ప్రజల మద్యనుండి తిరుగుతుం డటంతో భూమిలో ఉన్న తాగునీటి పైపు లైన్లు పగిలిపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కాలనీలలోని సీసీ రోడ్లు, మొత్తం ధ్వంసం అవుతున్నాయని వాపోతున్నారు. ఈ ప్రాంతంలో గ్రానైట్ వ్యర్ధాలతో పెనుప్రమాదాలు సంబవించే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయంపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటకైనా అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో గ్రానైట్ వ్యర్థాల లారీలను తిరగకుండా ఆపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### చోద్యం చూస్తున్న అధికారులు...?

పేదవాడు ప్రభుత్వ భూమిలో చిన్నగుడిసే వేసుకుంటే ఆగమేగాల మీద వెల్లి దానిని నేలమట్టం చేసే అధికారులు వెంకటగిరి రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిని కొందరు అక్రమార్కులు ఆక్రమించుకుంటున్నా సంబం ధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తికూడా చూడటంలేదన్న ఆరోప ణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూమిని ఎకరాల్లో విక్రయిస్తున్నా సం బందిత అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలకు గురవుతన్న ప్రభుత్వ భూమిని స్వాదీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై రూరల్ తహశీల్దార్ రాంప్రసాద్‌ను వివరణ కొరేందుకు ప్రభాతవార్త ప్రయత్నించగా స్పందించలేదు.

### ప్రభుత్వ భూమిని అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు. ఆక్రమణలకు పాల్పడిన వారిపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. వెంకటగిరి ప్రాంతంలోని ప్రభుత్వ భూమిని పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

**తహసీల్దార్ పల్లిరాంప్రసాద్**

# ఎకరం పట్టా ఖరీదు రూ.9.60 లక్షలు..

మొదటి పేజీ తరువాయి..

చేస్తాం అంటూ తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం లక్షలాది మంది రైతులకు శాపంగా పరిణమించింది. ఎవరి పట్టాలు ఎవరికి మారాయో కూడా అడిగే వీలులేని పరిస్థితి లో అధికారులు అడ్డగోలుగా హక్కులు బదలాయింపు చేసేసారు. విచ్చలవిడిగా జరిపిన ఈ రెవిన్యూ దోపిడిలో సామన్యులే అధికంగా బలైపోయారు అనటానికి పలు సాక్ష్యాలు సజీవంగా నిలుస్తున్నాయి. రాష్ట్రంలోఎక్కడన్నా జరిగిందో లేదో తెలియదు కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ని మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో 2017-18 మొదలు భూ భారతి చట్టం అమలు వరకు జరిగిన రెవిన్యూ రికార్డుల మార్పుల్లో పలువురు అధికారులు,కింది స్థాయి సిబ్బంది పోగేసుకున్న సొమ్ము రాష్ట్ర ఖాజానా ను కూడా బిత్తరపోయి తత్తరపాటు కు గురిచేసేలా సాగిందని వదంతులు వినిపించటమే కాకా వాటిని బలపరుస్తూ ఆధారాలు కూడా అదే స్థాయిలో వెలుగు చూస్తున్నాయి.ఒక వ్యక్తి కి పాత అసైన్ పట్టా వారసత్వం గా జారీ చేస్తూ అదనంగా పక్కనే ఉన్న మరో ఎకరం ప్రభుత్వ భూమిని కలిపి ధరణి పట్టా ఇస్తా అంటూ 2017-18లో విధులు నిర్వహించిన తహసిల్దార్ ఏకంగా రూ.9.60 లక్షల విలువ చేసే స్విఫ్ట్ కార్ ను లంచంగా తీసుకొని మోసం చేశాడని ప్రభాతవార్తతో ఓ వ్యక్తి గోడు వెలిబుచ్చుకున్నాడు. తన అత్తగారి పేరిట కారు తీసుకొని నేటికీ న్యాయం చేయక పోగా తమకు ఇచ్చినట్లుగా చెపుతున్న భూమికి లంచం ముట్టిన తరువాత ప్రభుత్వ భూమి గా గుర్తిస్తున్నట్లు బోర్డు పెట్టి మోసం చేసినట్లు తెలిపారు. ఇదే భూమికి పక్కనే ఉన్న మరో 4 ఎకరాల భూమి కూడా మీకే ఇస్తా అని చెప్పి దానిని కూడా భారీ మొత్తంలో కాసులు దండు కొని మరో వ్యక్తికి పట్టా చేసినట్లు బాధితులు ఆరోపించారు. ప్రభుత్వం నుంచి వత్తిడి పెరగటంతో బల్క్ పట్టాలు జారీ అయ్యాయి అని బుకాయిస్తున్న అధికారులు పట్టాదారు పాసుపుస్తకాల జారీ కి కనీస రెవిన్యూ ప్రాధమిక చట్టాలను అనుసరించక పోవటం ఆశ్చర్యాన్ని కలుగజేస్తోంది. చట్టాలు తెలియక కాదు ఎవరు అడుగుతారులే అన్న ధీమా,పాలకులు ఏం చేసిన ప్రశ్నించరు అనే భరోసా వెరసి ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వ భూములు అమ్మేసుకున్న మణుగూరు రెవిన్యూ అధికారులు రియల్ మాఫియా తో కుమ్మక్కైన తీరు ఏకంగా మణుగూరు మనుగడ నే ప్రశ్నర్ధకంగా మార్చేసాయి. బల్క్ పట్టలే కాదు మరో అడుగు ముందుకేసిన మరో తహసీల్దార్ ఏకంగా బతికున్న వారికే సమాధి కట్టేసి వైనం పై ఎన్నో పిర్యాదులు ఉన్నప్పటికి విచారణకు మాత్రం నోచుకోవడం లేదు. బల్క్ పట్టాల జారీలో తహసీల్దార్,గిర్ధవర్ లతో పాటు వి ఆర్ ఓ లు సిఫార్సుల పేరిట జరిపిన దోపిడీ పై విచారణ జరిపించాలని పలువురు కోరుతున్నారు.

# గ్యాస్ గుది బండ !!

మొదటి పేజీ తరువాయి..

కంపెనీల గ్యాస్ ఏజెన్సీల వద్ద గ్యాస్ సిలిండర్ల కోసం ప్రజలు బారులు తీరుతున్నారు. యుద్ధం ఇప్పట్లో ఆగే పరిస్థితి కానరాక పోవడంతో ముందు ముందు రోజుల్లో గ్యాస్ దొరకదేమోనని భయం వినియోగదారుల్లో కనిపిస్తుంది. దీనివలన ముందస్తు జాగ్రత్తలు పడుతున్నారు. ఇంట్లో సిలిండర్ ఉన్నప్పటికీ కూడా రెండో సిలిండర్ కోసం ఆరాటపడుతున్నారు. వినియోగదారుల అవసరాలను వారి ఆదృతను క్యాష్ చేసుకునేందుకు జిల్లాలో కొన్ని గ్యాస్ ఏజెన్సీలు బండ బాదుడు బాదుతున్నాయి. కొన్ని ఏజెన్సీల నిర్వాహకులు గ్యాస్ బండ దొరకడం లేదని కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు .జిల్లాలో డోమెస్టిక్ సిలిండర్లు వినియెగ దారులకు సరిపడా అందుబాటులో ఉన్నాయని చెబుతున్నారు. ఖమ్మం జిల్లాలో 33 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. వీటి పరిధిలో దాదాపు 5 లక్షల డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయి. యుద్ధం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడనుందన్న సమాచారంతో ఒక్కసారిగా అందరూ ఆన్లైన్ లో గ్యాస్ను బుక్ చేయడంతో సర్వర్లు పనిచేయక ఇబ్బంది పడుతున్నారు ఓటీపీ వస్తేనే గ్యాస్ సిలిండర్ డెలివరీ అవుతుంది . కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా సరఫరా తగ్గిపోవడంతో ఏజెన్సీ నిర్వాహకులు గ్యాస్ సిలిండర్ల డెలివరీ టెన్షన్ భరించలేక తలలు పట్టుకుంటున్నారు గ్యాస్ బుక్కు అవ్వక సిలిండర్ రాదేమోనని ఆందోళన మహిళల్లో ఏర్పడింది విద్యుత్ పొయ్యిలను బయటకు తీస్తున్నారు.

### చిరు వ్యాపారుల ఇక్కట్లు...

పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రభుత్వం ముందస్తుగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు వందల సంఖ్యలో కమర్షియల్ సిలిండర్ల వినియోగం జరుగుతుంది . అయితే యుద్ధం ప్రారంభమైన నాలుగు రోజులు తర్వాత గ్యాస్ కొరత నివారించే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం డొమెస్టిక్ సిలిండర్లను అందుబాటులో ఉంచి కమర్షియల్ సిలిండర్ల సరఫరాను నిలిపివేసింది. ఈ ప్రభావం చిరు వ్యాపారులపై పడటంతో వారు గ్యాస్ ఏజెన్సీల చుట్టూ తిరుగుతున్నారు.. మరికొందరైతే బ్లాక్ లో కమర్షియల్ సిలిండర్లను కొనుగోలు చేస్తున్నారు.. గ్యాస్ ఏజెన్సీల వద్ద పనిచేసే సిబ్బంది బ్లాక్ మార్కెట్ కు సిలిండర్ను తరలిస్తూ వేలాది రూపాయలు దండుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హోటల్స్,టిఫిన్ సెంటర్లు,బేకరీల సెంటర్లు,దాబా సెంటర్లు, వెల్డింగ్ మిషన్ల వద్ద ఈ కొరత స్పష్టంగా కనిపిస్తుంది. ఖమ్మం నగరంలో పలుచోట్ల రోజు టిఫిన్ సెంటర్లు నిర్వహించే వారు రెండు రోజులుగా సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో వాటిని మూసుకుంటున్నారు. మరోవైపు పెద్ద పెద్ద హోటల్లో గ్యాస్ కొరత కారణంగా భోజనాలు, ఇతర వంటకాలు అందుబాటులో లేవని బోర్డులు పెడుతున్నారు.. సరఫరా తగ్గిందనే పేరుతో గ్యాస్ ఏజెన్సీలు బుకింగ్ నిలిపివేశాయి ఇదే అదనుగా కొంతమంది గ్యాస్ ఏజెన్సీలు అదే సిలిండర్లను అధిక డబ్బులు తీసుకొని దొంగచాటుగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ..

### మారిన బుకింగ్ నిబంధనలు....

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కొరతను దృష్టిలో ఉంచుకొని బుకింగ్ చేసుకునే విధానానికి కొత్త రూల్స్‌ను ప్రవేశపెట్టింది. పట్టణ ప్రాంతాల్లో ఉన్న వినియోగదారులు 25 రోజుల తర్వాతనే మరో సిలిండర్ కోసం బుక్ చేసుకోవాల్సి ఉంటుంది అదే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వినియోగదారులైతే 45 రోజుల తర్వాత గ్యాస్ను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది దీని వలన గ్యాస్ కు మునుముందు ఇబ్బందులు ఏర్పడతాయని ఆందోళన వినియోగదారుల్లో నెలకొంది...గతం లో బుక్ చేసుకున్న వారికీ కూడా ఏజెన్సీ ల భాద్యు లు సకాలంలో సిలిండర్ లు ఇవ్వట్లేదు.. దీంతో పలు చోట్లవినియోగదారులుఆగ్రహం చెందు తున్నారు.

### 88 డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం....

**డీఎస్ఓ చందన్ కుమార్**

ఇల్లాలు పలుచోట్ల హోటళ్లు, రెస్టారెంట్ ల పై పౌరసరఫరాల శాఖ అధికారులు గత ఐదు రోజుల నుండి దాడులు నిర్వహిస్తున్నారు. నగరంతో పాటు ఏదులాపురం మున్సిపాలిటీ,, సత్తుపల్లి, వైరా,,మధిర తదితరచోట్ల అధికారులు చేసిన దాడుల్లో కమర్షియల్ సిలిండర్లకు బదులు డొమెస్టిక్ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్నట్లు గుర్తించారు.88 సిలిండర్లను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై 6 ఏ కేసులు నమోదు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ ప్రభాతవార్తకు తెలిపారు. గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవని వినియోగదారులు ఏ ఒక్కరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కమర్షియల్ సిలిండర్లను సిలిండర్ల సరఫరాకు మాత్రమే కొంతమేర ఆంక్షలు ఉన్నాయని ఆ సమస్య కూడా రెండు రోజుల్లో పరిష్కారం అవుతుందన్నారు.

# భక్తుల సేవలో ప్రభుత్వం నినాదంతో సేవలు

కొత్తగూడెం, మార్చి 16 ప్రభాతవార్త:

శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాచలం పర్యటనకు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. భద్రతా ఏర్పాట్లు, రవాణా, భక్తులకు సౌకర్యాలు, వసతి తదితర అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి తుమ్మలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ భేటీ అయ్యారు. భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి మంత్రి తుమ్మల కీలక దిశానిర్దేశం చేశారు. ఈ భేటీలో పలు కీలక భద్రాద్రి రామాలయ అభివృద్ధి పనుల పునర్నిర్మాణం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, సాగునీటి పనులు, భూసేకరణ, రైల్వే లైన్ పనులు, పర్యాటక అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### ఆలయ పనులకు సిఎం శంకుస్థాపన....

భద్రాచలం ఆలయ అభివృద్ధిలో భాగంగా 300 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, తొలి విడతలో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న భద్రాద్రి ప్రాకారం నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి జిల్లాకు రానున్న నేపథ్యంలో కొత్తగూడెం నుంచి భద్రాచలం వరకు డివైడర్లు ,సెంటర్ లైటింగ్, పూల మొక్కలు సుందరీకరణ పనులు ఉగాది నాటికి పూర్తి చేసేలా ముమ్మరంగా చేపట్టాలన్నారు. జిల్లాలో సాగునీటి విస్తరణకు కీలకమైన సీతారామ డిస్ట్రిబ్యూటరీ పనులకు అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. భూసేకరణ పూర్తయితే ప్రాజెక్టు పనులు వేగవంతమై రైతులకు త్వరగా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులో యాతాలకుంట టన్నెల్‌లో మిగిలిన సుమారు 100 మీటర్ల పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 50 వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### పాండురంగాపురం-మల్కాన్ గిరి రైల్వే లైన్‌కు ప్రాధాన్యం.....

భద్రాద్రి అభివృద్ధికి కీలకమైన పాండురంగాపురం -మల్కానగిరి రైల్వే లైన్‌కు అనుమతి లభించిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో సారపాక వరకు భూ సేకరణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ రైల్వే లైన్ పూర్తయితే దక్షణ అయోధ్యగా ఉన్న భద్రాద్రి ప్రాంతంలో సాంస్కృతిక శోభ వెల్లి విరుస్తుందని, పర్యాటక రంగానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం లభిస్తుందని మంత్రి తెలిపారు. అలాగే జిల్లాలో కీలకంగా ఉన్న బిపిఎల్ , హెవీ వాటర్ ప్లాంట్ల, కు కూడా రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణ త్వరితగతిని పూర్తిచేసేలా చూడాలన్నారు.

### జిల్లాలో ఎయిర్‌పోర్ట్‌కు అనుకూల భూమి గుర్తింపు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు చోట్ల విమానాశ్రయాలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని అక్కడ ఏర్పోర్ట్ అథారిటీ ఆప్రాంతాలను తిరస్కరించిందని, భద్రాచలం, కొత్తగూడెం, మధ్య ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనుకూలమైన భూమిని గుర్తించాలని మంత్రి కలెక్టర్‌ను ఆదేశించారు. దీనిపై సంబంధిత శాఖలు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. కొత్తగూడెం-భువనగిరి రహదారి పరిధిలో భద్రాద్రి జిల్లాలో ఉన్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

### ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన....

రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ సాగుకు అందిస్తున్న సబ్సిడీలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మంత్రి తుమ్మల సూచించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన ఈ కీలక ప్రాజెక్టుల అమలుపై అధికారులతో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు

# విద్యార్థుల హృదయాల్లో గురువులు జీవించే ఉంటారు...

## టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు

ప్రభాత వార్త ఖమ్మం రూరల్

గురువుకు మరణం లేదని విద్యార్థుల హృదయాల్లో తరతరాలుగా జీవిస్తూనే ఉంటారని టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు




అన్నారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోనిపెద్దతండా గ్రామంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాయల వెంటేశ్వర్లు సంతాప సభ సోమవారంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏలూరి మాట్లాడుతూ...గురువు అంటే కేవలం పాఠాలు బోధించే వ్యక్తి మాత్రమేకాదని,వేల మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే మహనుభావుడన్నారు.ఉపాధ్యాయులు తమ జీవితాన్నే దీపంగా వెలిగించి విద్యార్థుల హృదయాల్లో జ్ఞాన వెలుతురు వెలిగించే కాంతి దీపాలన్నారు.ఆదర్శ భావాలతో,అంకితభావంతో సేవలందించిన నిజమైన గురువు రాయల వెంకటేశ్వర్లుఅన్నారు.ఆయన ఉపాధ్యాయ వృత్తిని కేవలం జీవనోపాధిగా కాకుండా,జాతి నిర్మాణానికి సేవ చేసే వృత్తిగా భావించి తన జీవితాన్ని ధారపోసాడన్నారు.ఖమ్మం రూరల్ మండలంలోని కామంచి కల్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల,జానంపేట,గేట్ కారేపల్లి తదితపాఠశాలల్లో ఆయన చేసిన బోధన సేవలు అమూల్యమైనవన్నారు.కష్టపడే విద్యార్థిని ప్రోత్స హించడంలో,చదువులో వెనుకబడిన బాలుడిని ముందుకు నడిపించడంలో,విద్యార్థులల్లో ఉన్నత లక్ష్యాలను జాగృతపరచడంలో ఆయన చూపిన నిబద్ధత అసామాన్యమైనదన్నారు.ఆయన దగ్గర చదువుకున్న విద్యార్థులు నేడు సమాజంలో ఉన్నత స్థానాలలో ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా ప్రధాన కార్యదర్శి వేలాద్రి,పలువురు ఉద్యోగులు,రాయల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ని కలిసేందుకు వెళ్లిన విషారదన్ మహారాజ్ ని అరెస్టు చేసిన పోలీసులు

## వైరా పోలీస్ స్టేషన్ కు తరలింపు

వైరా టౌన్ మార్చి 16 ప్రభాతవార్త

వెలుగుమట్ల భూదాన బాధితుల న్యాయం కోసం భారీ ధర్నాను నిరవర దీక్షలను చేపట్టి ఈ రాజ్యం మెడలు వంచి ఆ వెలుగుమట్ల భూమిలోనే ఇల్లు నిర్మించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది.. కానీ 311మందికే అని ప్రకటించడం 101 మందికి వారి గ్రామాల్లో ఇందిరమ్మ స్కీమ్ ఇస్తామని అనటం ఇంకా 400 మంది అర్హులైన వారిని గుర్తించకపోవడం పట్ల విశారాధన్ మహారాజ్ కలెక్టర్ గారిని కలిచేందుకు ఈరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు ఆ సమీప ప్రాంతానికి రాగానే పోలీసులు అరెస్టు చేశారు. కొంజర్ల పోలీస్ స్టేషన్ నుండి వైరా పోలీస్ స్టేషన్కు తరలించి అక్కడ నుండి మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నుండి మధిర రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.. విశారదన్ రాక తెలుసుకున్న కలెక్టర్ గారు మరియు జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్ కే రాకుండా ఉండటం అనేది సిగ్గుచేటు. మీరు ఎన్ని అరెస్టులు చేసినా ఎంత నిబంధన పెట్టినా ఈ ఉద్యమాన్ని ఈ దేశ రాజధాని ఢిల్లీ దాకా తీసుకువెళ్లిన సరే అమర నిరాహార దీక్షలు చేసైనా సరే 62 ఎకరాల భూదాన భూమిని న్యాయబద్ధంగా సాధిస్తాం.. మీరు కూల్చిన 725 ఇళ్లను మీతోనే పక్కాభవనాలు అదే ప్లేస్ లో కట్టిస్తాం.. అప్పటివరకు మా పోరాటం ఆగదని విషారాధన మారాజు వెల్లడించారు.. ఖమ్మం ప్రాంతానికి చెందిన పోడకండి రాంబాబు బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా ఉంటూ ఈ బాధితులను ఆర్గనైజ్ చేస్తున్నాడని అతని ఇంటి చుట్టూ పోలీసులు పాహారాబెట్టి అతను అరెస్టు చేయాలని చూస్తున్నారు.. రాంబాబు గారి జోలికి వెళితే పోలీసులపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని అన్నారు.. విశారదన్ గారిని వెంటనే విడుదల చేయాలని బాధితులు అతని వెంటే అన్ని స్టేషన్లకు తిరుగుతున్నారు..



# విశారదన్ మహారాజ్ పై బైండోవర్ కేసు...

కొణిజర్ల మార్చి 16 ప్రభాత వార్త :

"బోధన్ ప్రజలకు మద్దతుగా కలెక్టరేట్ ముట్టడి" అనే నిరసన కార్యక్రమం నేపథ్యంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొనిజెర్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా గుమికూడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం సమాచారం




మేరకు కొనిజెర్ల పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ వి. వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, వి. విశారధన్ మహారాజ్, తండ్రి జనకిరామయ్య, వయసు 52 సంవత్సరాలు, ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ అడ్వకేట్, తదితరులు కొనిజెర్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా నిరసన కార్యక్రమం కోసం గుమికూడినట్లు గుర్తించారు. తద్వారా ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉన్నందున, ముందస్తు జాగ్రత్త చర్యగా వారిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మధ్యాహ్నం 02.50 గంటలకు కొనిజెర్ల పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు.అతనిపై కొణిజర్ల ఎస్సై సూరజ్ బైండోవర్ కేసు నమోదు చేయడం జరిగింది.

# కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలి

## కామేపల్లి ఏవో తారా దేవి

కామేపల్లి, మార్చి 16



ప్రభాతవార్త:

భూ భారతి ద్వారా కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని కామేపల్లి మండల వ్యవసాయ అధికారి భూక్య తారా దేవి న ో వ ం ప ా ం ◌ ◌ కోరారు.దరఖాస్తు ఫారం కు ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్,పట్టాదారు పాస పుస్తకము జిరాక్స్ కాపీలను జత చేసి సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలని స ో ం ా ం ◌ ం . ఈ న ద వ కా శా న్ని రై తు లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ మేరకు మండలంలో వ్యవసాయ శాఖ ద్వారా ప్రచారం కూడా నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఏ ఈ ఓ లు, రైతులు పాల్గొన్నారు




# ప్రవేట్ చిట్టీ వ్యాపారి కోటి రూపాయలు కు ఐపీ

ఖమ్మం లీగల్ ఖమ్మం

జిల్లా,ఎర్రి పాలేం మండలం నికి చెందిన కర్లకంటి రామచంద్రరావు రూ.1 కోటి 86 లక్షల 70 వేల కు స్థానిక ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఐపీ దాఖలు చేశారు. కేసులో మొత్తం 51మందిని రుణదాతలను ప్రతి వాదులుగా చేర్చి, తన ప్రవేట్ చిట్టి వ్యాపారంలో ఒడుదొడుకులు రావడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నందున అప్పులు చెల్లించే పరి స్థితి లేదని, దివాలాదారునిగా ప్రకటించాలని కోరుతూ తన న్యాయవాది ద్వారా కోర్టులో ఐపీ దాఖలు చేశారు.

# ఖననం చేసిన మృతదేహానికి పోస్టుమార్టం

చండ్రుగొండ ప్రభాతవార్త

ఇటీవల అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు, అట్టి కేసులో ఖననం చేయబడిన మృతదేహానికి జూలూరుపాడు సిఐ శ్రీ



లక్ష్మి ు, ఎస్సై శివరామక్రిష్ణల పర్యవేక్షణలో పోస్టుమార్టం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే... చండ్రుగొండ మండలం, తిప్పనపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ జాఫర్(33) ఈ నెల 11న అనుమానస్పదస్థితిలో మృతి చెందాడని సోదరుడు జావిద్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు పురోగతిలో భాగంగా సోమవారం తిప్పనపల్లి శ్మశానవాటికలో పూడ్చిన మృతదేహన్ని బయటకి తీసి, పోస్టుమార్టం చేసి, తిరిగి మళ్లీ ఖననం చేశారు. త్వరలో కేసు వివరాల్ని తెలియజేస్తామని సిఐ శ్రీలక్ష్మి ు తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్సై శివరామక్రిష్ణ బందోబస్తు నడుమ పోస్టుమార్టం కార్యక్రమం నిర్వహించారు.

# వ్యక్తికి జైలు శిక్ష

టేకులపల్లి మార్చి 16 ప్రభాతవార్త :

టేకులపల్లి మండలం పానుగోతు తండా గ్రామానికి చెందిన భూక్య చంద్రశేఖర్ వయస్సు 36 సంవత్సరాలు అను వ్యక్తి టేకులపల్లి మండలం పోలీస్ స్టేషన్ లోని వ్యక్తికి కేసు విచారణ అనంతరం టేకులపల్లి ఎస్సై అలకుంట రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందు కోర్టు మెజిస్ట్రేట్ ఒక సంవత్సరం జైలు శిక్ష 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినదని ఈ కార్యక్రమంలో కోర్టు కానిస్టేబుల్స్ బి రమణ, బి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతపై లాల్య తండా గ్రామస్తులకు అవగాహన

## రోడ్డు నియమాలను పాటించటం తప్పనిసరి హెచ్ఎం బి.సీతారాం

కామేపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం లాల్య తండా గ్రామంలో రోడ్డు భద్రతపై సోమవారంఅవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సీతారాం, ఉపాధ్యాయులు, విద్యార్థు లు రోడ్డు భద్రత ప్రాధాన్యతను చాటుతూ గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది.జిల్లా,మండల విద్యాధికారుల ఆదేశాల మేరకు రోడ్డు భద్రత నియమా లు పాటించాలని ప్లకార్డులతో నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనం నడిపేవారు ట్రిబుల్ రైడింగ్ చేయొద్దని, హెల్మెట్ తప్పకుండా ధరిం చాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్టు ధరించాలని, రోడ్డుకు ఎడమ వైపున మాత్రమే నడవాలని, జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డును దాటాలనికోరారు.వాహనాలు రివర్స్ చేసేటప్పుడు సైరన్ మోగించాలని, రోడ్డు ప్రక్కకు మాత్ర మే వాహనాలను పార్కింగ్ చేయాలని, ట్రాఫిక్ యందు రెడ్ లైట్ ఆగడానికి సూచిక, గ్రీన్ లైట్ ముందుకు సాగడానికి సూచిక అని యెల్లో రంగు లైట్ గమని స్తూ నెమ్మదిగా ముందుకు సాగాలని గ్రామస్తులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సీతారాం, సహోపాధ్యాయులు వై . నాగేశ్వరరావు, స్కావెంజర్ చిట్టెమ్మ, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# రామయ్య కళ్యాణానికి హాజరవ్వాలని జడ్జీలు,ఉన్నతాధికారులకు ఆహ్వానం





**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత ప్రధాన ఘట్టాలైన ఈ నెల 27,28వ తేదీలలో నిర్వహించనున్న శ్రీరామనవమి, పట్టాభిషేకం కార్యక్రమాలకు హాజరవ్వాలని, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి దామోదర్ రావు మరియు అర్చక స్వాములు సోమవారం జిల్లా జడ్జీ, భద్రాచలం జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శివనాయక్, జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట, ఐటిడిఏ పీవో బీ.రాహుల్‌లకు ఆహ్వానపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ, సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం వంటి మహత్తర ఆధ్యాత్మిక పర్వదినాలు ప్రజలలో భక్తి, శ్రద్ధ, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఘనంగా నిర్వహించాలని దేవస్థాన అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా ఆలయ ఆచారాలు, పూజా విధానాలు, ఉత్సవ కార్యక్రమాలు పురాతన సంప్రదాయాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా, ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, దర్శన సౌకర్యాలు, శాంతి భద్రతలు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భవాని రామకృష్ణ, అమరవాది రామాచార్యులు, ఎస్ టి జి కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీరామనవమి మ్యానువల్ టిక్కెట్లు విక్రయాలు ప్రారంభం



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత ప్రధాన ఘట్టాలైన ఈ నెల 27,28వ తేదీలలో నిర్వహించనున్న శ్రీరామనవమి, పట్టాభిషేకం కార్యక్రమాలకు హాజరవ్వదలిగే భక్తుల కొరకు సెక్టార్‌కు సంబంధించిన మాన్యువల్ టిక్కెట్ల విక్రయాలను దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టిక్కెట్లను నేరుగా కొనుగోలు చేయదలిచిన భక్తులు దేవస్థానం కార్యాలయం అయిన సీఆర్‌వో కార్యాలయం (తానీషా కళ్యాణ మండపం) నందు కొనుగోలు చేయాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు కోరారు.

# గిరిమార్ట్‌లోని సరుకుల ప్రయోజనాలను వివరించేలా చర్యలు తీసుకోవాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలో ప్రారంభించబోయే భద్రగిరి మార్ట్‌లో గిరిజన గ్రామాలలో సహజంగా దొరికే ఆర్గానిక్‌కి సంబంధించిన నిత్యవసర సరుకులకు ప్రత్యేకంగా ప్యాకింగ్ చేసి కొనుగోలుదారులకు వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి క్లుప్తంగా తెలిసేలా పొందుపరచాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ. రాహుల్ అన్నారు అన్నారు.సోమవారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాలులో భద్రగిరి మార్ట్ లో సాంప్రదాయ గిరిజన ఉత్పత్తులు సేకరణ చేసిన యూనిట్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి కంటే ముందుగానే ప్రారంభించే భద్రగిరి మార్టులో అమ్మకాలు జరిపే నిత్యవసర సరుకులు మరియు ఇంటికి అవసరమయ్యే అన్ని రకాల సామాన్లను భద్రగిరి మార్టులో ఎస్ హెచ్ జి మహిళల నుండి మరియు గిరిజనుల చిన్న తరహా పరిశ్రమల ద్వారా తయారు చేస్తున్న నాణ్యత మరియు మన్నికైన వివిధ తినుబండారాలు, తృణధాన్యాలు, కిరాణా సామాన్లతో పాటు రకరకాల స్వీట్స్, నూనె సామాగ్రి, అన్ని రకాల పచ్చళ్ళు, సబ్బులు షాంపూలు, హ్యాండీ క్రాఫ్ట్ వస్తువులు, జ్యూట్ బ్యాగ్స్, పూజా సామాగ్రి, వెదురు బుట్టలు, రాగి చెంబులు, ఫినాయిల్, పేపర్ ప్లేట్స్, గ్లాసులు, టిష్యూ పేపర్, అన్ని రకాల బియ్యం, అన్ని రకాల పప్పులు, ఇప్ప పూలు, కరక్కాయలు, మసాలా దినుసులు, అన్ని రకాల పౌడర్లు, జనరల్ మరియు స్టేషనరీ సామాన్లు భద్రగిరి మార్ట్ లో ఏర్పాటు చేయాలని అన్నారు. యూనిట్ అధికారులు ఇప్పటివరకు సేకరించిన ప్రతి నిత్యవసర సరుకులు శాంపిల్స్ తీసుకొని వాటికి డిజైనింగ్ మరియు స్పెషల్ గా ప్యాకింగ్ చేసి ఆ పదార్థాలకు సంబంధించిన ఉపయోగాలు పొందుపరిచేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి ఎం జి సి సి సమ్మయ్య, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏ పీ ఓ పవర్ వేణు, పివిటిజి అధికారి గన్యా, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏసిఎంఓ రమేష్, ఏవో సున్నం రాంబాబు, జేడీఎం హరికృష్ణ, డి ఈ హరీష్, టీఏ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలకు వెళ్లే యాత్రికులకు దారి చూపారు



**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**
భద్రాచలం నుంచి పర్ణశాల వెళ్లే మార్గంలో దుమ్ముగూడెం మండలంలోని సీతానగరం గ్రామం వద్ద గూగుల్ మ్యాప్ మెయిన్ రోడ్ నుంచి కాకుండా వేరే మార్గంలో పర్ణశాలకు దారి చూపటంతో గూగుల్ మ్యాప్ ఉపయోగించి వెళ్లే భక్తులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఆ మార్గంలో వెళ్లి దారి తెలియక మళ్లీ వెనకకు వచ్చి మెయిన్ రోడ్ మార్గంలో వెళ్ళటం ప్రతిరోజు ఇలా కొన్ని వందల వాహనాలు వెళ్లడం తిరిగి రావడం ద్వారా భక్తులు ఇబ్బంది పడుతున్నారు దీంతోపాటు గూగుల్ మ్యాప్ ద్వారా చూపిస్తున్న మార్గంలో వాహనాలు వెళుతుంటే ఆ గ్రామ ప్రజలు కూడా పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు విషయం తెలుసుకున్న నరసాపురంలోని చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆ మార్గం గుండా వెళ్లకుండా పర్ణశాలకు వెళ్లే మార్గాన్ని సూచిస్తూ పెద్ద బోర్డును సోమవారం నిర్మించారు దీంతో ఆ బోర్డు సూచిక ప్రకారం మెయిన్ రోడ్డు మార్గంగా యాత్రికులు పర్ణశాలకు వెళ్లేటట్లుగా సులభతరంగా ఉంటుంది పర్ణశాలకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల ఇబ్బందిని పోగొట్టే విధంగా బోర్డు ఏర్పాటు చేసిన చిన్న అరుణాచలం వ్యవస్థాపకుడు శివనాగస్వామి కి గ్రామస్తులు పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో పర్ణశాల సర్పంచ్ వాగే ఖాదర్ బాబు పూదోట సూరిబాబు ఆకుల కృష్ణ కనుబుద్ధి దేవ ముక్కేర రాంబాబు శ్రీనివాసరావు పృథ్వి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తే పంటలకు గిట్టుబాటు ధరలు సాధ్యం

**-వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు శిక్షణ**

**-వ్యవసాయ అధికారి ఆర్.శంకర్**




**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**
రైతులు పండించిన పంటలకు మార్కెట్లో గిట్టుబాటు ధరలు పొందాలంటే నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ శంకర్ అన్నారు. సోమవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సాగులో పాటించాల్సిన శాస్త్రీయ విధానాలు, పంటల సంరక్షణ, ఎరువుల సరైన వినియోగం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే మార్గాలు వంటి అంశాలపై తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్లో పోటీ ఎక్కువగా ఉన్నందున రైతులు నాణ్యతతో కూడిన ఉత్పత్తులను పండించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాల వివరాలను రైతులకు వివరించారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో అభివృద్ధి సాధించాలని సూచించారు. పంటల సాగులో నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారా మాత్రమే మార్కెట్లో మంచి ధరలు లభిస్తాయని తెలిపారు. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవడంతో పాటు ఆదాయాన్ని కూడా పెంచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రిసోర్స్ పర్సన్స్ నాయి, వ్యవసాయ విస్తరణ అధికారులు శృతి, వైష్ణవి, పవన్, సౌజన్య, రైతులు మారం శ్రీనివాసరెడ్డి, బెల్లంకొండ రామారావు, భజన పెద్ద నాగం, తడితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**
భద్రాచలం పట్టణంలో ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవి క్లబ్ భద్రాచలం సంయుక్త ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సినిమా హాల్ ఎదురుగా ఉన్న శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల కోసం చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి, ఐక్యతకు ఆయన చూపిన మార్గం ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త రామకృష్ణ, చారుగుళ్ల శ్రీనివాస్, వనమా కిరణ్, చెంచు సుబ్బారావు, బండారు క్రిష్ణయ్య, సంతోష్ కుమార్, వీరభద్రం, సత్యనారాయణ, సాగర్, రేపాక సాయి అఖిల్, హరి తదితరులు పాల్గొన్నారు.

## చెరువు శికం భూమి కబ్జా దానిపై విచారణ చేయండి



**చర్ల, ప్రభాతవార్త :**
చర్ల తహాసిల్దార్ కార్యాలయంలో డిటీ ముద రాజుకు సోమవారం గోండ్వానా సంక్షేమ పరిషత్ నాయ కులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ .. ఉప్పరిగూడెం పంచాయతీ పరిధిలో కత్తిగూడెం రోడ్డు పక్కన గల చెరువు శిఖరం కొంత భూమిని గిరినేతరులు కబ్జా చేసి అనుభవిస్తున్నారని ఆరోపించారు. మండలంలో అనేక ప్రభుత్వ భూములను వలస గిరిజనేతరులు షెడ్యూల్ ఏరియా ఎల్టిఆర్ 1/70 చట్టం విరుద్ధంగా ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని, గోదావరి పరివాహక ప్రాంతాలలో గతంలో పని చేసిన తాసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్వే చేసి బోర్డులు ఏర్పాటు చేశారని,ఆ భూములపై రెవెన్యూ అధికారులు ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదని ప్రశ్నించారు. భూస్వాముల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములపై త్వరలోనే ప్రజలను సమీకరించి ఉద్యమం చేపడుతామని ఈ సందర్భంగా అన్నారు. జీఎస్పీ జిల్లా కార్యదర్శి గొంది లీలా ప్రసాద్,ఇర్ప ప్రకాష్, విద్యార్థి రాష్ట్ర నాయకులు వయలకం ఆదినారాయణలు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో రాబోవు వార్షిక బడ్జెట్లో విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతంనిధులు కేటాయించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలం టిపిటిఎఫ్ కార్యాలయంలో జరిగిన ప్రాంతీయ జిల్లా కమిటీ సభ్యుల సమావేశంలో బుటారి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించబడకపోవడం వలన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల స్థాయి నుండి విశ్వవిద్యాలయాల స్థాయి వరకు మౌలిక వసతులు కరువై ఉపాధ్యాయుల అధ్యాపకుల నియామకాలు లేకపోవడం వల్ల బలహీనపడుతున్నాయన్నారు. ఇటీవల రూపొందించబడిన రాష్ట్ర విద్యా కమిషన్ రిపోర్టును రెండు నెలలపాటు పబ్లిక్ డొమైన్ లో ఉంచి చర్చలకు అవకాశం కల్పించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాటి సత్తిబాబు, పాయం కృష్ణయ్య, రాష్ట్ర మాజీ కార్యదర్శి మునిగడప రామాచారిలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
శ్రీరామనవమి ఏర్పాట్లలో భాగంగా పట్టణంలోని కుర్రాజులగుట్ట ఫీడర్‌లో చెట్లు తొలగింపు కార్యక్రమం చేపట్టడంతో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కొత్త ఎల్‌ఐసీ కార్యాలయం, రాజుపేట కాలనీ, జగదీష్ కాలనీ, అల్లూరి సీతారామరాజు కాలనీ, రిక్షా కాలనీ, ఎంపీ కాలనీలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు విద్యుత్ అంతరాయం కలుగునని, కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# ఆశ్రమ హాస్టల్లో ఆశ్రమము కరువు...

- ఆశ్రమ హాస్టల్లో అలజడి అంత వాస్తవము...
- బట్టబయలు చేసిన విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థినీలు..
- హాస్టల్లోనికి అర్ధరాత్రి అబ్బాయిలు వచ్చి అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు
- నిబంధనలకు విరుద్ధంగా నిర్వాకులు కుటుంబ సమేతంగా బస చేస్తున్నట్లు ఆరోపణలు
- ఇంటి దొంగని ఈశ్వరుడైన పట్టుకోలేడు అన్నట్టుగా మండలంలో విమర్శలు...
- ఆశ్రమ హాస్టల్‌లో అన్ని నిబంధనలకు విరుద్ధమే....






**చంద్రుగొండ ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో ఉన్న ఆశ్రమ బాలికల హాస్టల్లో మొత్తం 150 మంది విద్యార్థినీ లుగాను ఎనిమిది మంది ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారు ఈ హాస్టల్లో మూడో తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యను బోధిస్తున్న క్రమంలో ఉపాధ్యాయులు నాలుగు గంటల వరకు ఉండి వెళ్లిపోగా హాస్టల్లో వార్డెన్ తో పాటు వాచ్మెన్ పర్యవేక్షణలో 24 గంటలు కంటికి రెప్పలా కాపాడుకోవలసిన నిర్వాహకులు అమ్మాయిల జీవితాలతో చెలగాటం ఆడుతున్నట్లు తెలుస్తుంది నాలుగు గంటలు కాగానే ఉపాధ్యాయులతో పాటు వార్డెన్ కూడా వెళ్లిపోవడంతో ఉన్న వాచ్మెన్ మద్యానికి బానిసై పట్టించుకోకపోవడంతో ఆకతాయిలకు అవకాశం కలిపిస్తునట్టు అని తెలుస్తుంది ఆకతాయిలు అమ్మాయిల గదిలోనికి ఈనెల మూడో తారీఖున వెళ్లే వరకు వచ్చింది దీంతో ఆ వాచ్మెన్ ని బదిలీ చేసినట్లు సమాచారం భయంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఫోన్ చేసి కొందరు తెలపగా మరికొందరు ఆదివారం తమవారికి తెలపడంతో అసలు విషయం వే లుగులోనికి వచ్చింది అప్పటికే నిర్వాహకులు విషయం బయటికి రానివ్వకుండా విద్యార్థులను బెదిరించడంతో అమ్మాయిలు కొన్ని రోజులు వరకు నోరు ఇప్పకుండా ఉన్నారు తీరా తల్లిదండ్రులను చూసిన వెంటనే ఏడుస్తూ హాస్టల్లో జరుగుతున్న అలజడి అంత వివరించారు విద్యార్థుల తల్లిదండ్రులు వార్డెన్ను నిలదీయగా మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటా అంటూ ఈ ఒక్కసారి చూడండి అంటూ తెలిపినట్లు సమాచారం సోమవారం వార్త పత్రికలో వచ్చిన శీర్షిక హల్ చల్ కావడంతో సోమవారం ఉదయమే హాస్టల్ల వద్దకు విద్యార్థి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున చేరుకున్నారు విద్యార్థిని తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు స్వయంగా వారే మీడియా ముందే హాస్టల్లో జరుగుతున్న అగత్యాలు అన్ని వివరించారు అర్ధరాత్రి అయితే భయమేస్తుంది ఎవరు వస్తున్నారో... ఏం చేస్తారు అని భయమేస్తుంది అంటూ నిర్వాహకుల ముందే విద్యార్థినీలు పలువురు తెలిపారు ఆ హాస్టల్లో ఇదివరకే రెండుసార్లు ఇలాంటి ఘటనలు జరిగినట్లు తెలుస్తుంది...

ఇది ఇలా ఉండగా.. నిబంధనలకు విరుద్ధంగా అమ్మాయిల హాస్టల్లో నిర్వాహకులు కుటుంబ సమేతంగా భస చేస్తున్నట్లు ఆరోపణలు వినబడుచున్నాయి అమ్మాయిలు వాష్ రూమ్ పర్స నల్ ప్రాబ్లం మరియు స్నానాలకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉన్నట్లు పలువురు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలిపినట్లు తెలుస్తుంది అసలు రాత్రి వేళలో అమ్మాయిల హాస్టల్లోనికి మగవారికి ఎలా అనుమతిస్తున్నారు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు అర్ధరాత్రి సమయంలో జరగకూడని ఘోరము ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే కంటే ముందుగానే ఆకులు పట్టుకుంటే బాగుంటుంది అని పలువురు తెలిపారు ఉన్నత అధికారులు హాస్టలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు గత నెలరోజుల క్రితం భద్రాద్రి జిల్లా లో పాల్వంచ కు చెందిన ఇంటర్ చదువుతున్న విద్యార్థిని గర్భం దాల్చి మృతి చెందిన శిశువుకు జన్మనిచ్చిన విషయం తెలిసింది అలాంటి ఘటనలు వెలుగులోనికి వస్తున్న....నిర్వాకులు... నిబంధనలకు విరుద్ధంగా అమ్మాయిల హాస్టల్లో మగవారి నీ అనుమతించడం పలు అనుమానాలకు తావిస్తుంది ....

**- ఆశ్రమ హాస్టల్లో రక్షణ లేదు: తులీసా**



ఈ హాస్టల్లో అమ్మాయిలకి రక్షణ లేదు మా మనవరాలు ఈ హాస్టల్లోనే చదువుకుంటుంది ఆదివారం ఫోన్ చేసి అర్ధరాత్రి హాస్టల్లోకి ఆకతాయిలు వస్తున్నారు భయమేస్తుంది మేము ఇక్కడ ఉండం అంటూ ఆదివారం ఫోన్ చేయడంతో సోమవారం ఉదయమే హాస్టల్ వద్దకు వచ్చి వార్డెన్ నిలదియాగా మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటాము ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని తెలిపిన సరే కావాలి అంటే ఇంటి వద్ద నుంచి పంపిస్తాం ఈ సంవత్సరం పరీక్షలు పూర్తి కాగానే మా అమ్మాయిని ఇక్కడ నుంచి తీసుకెళ్తాం అంటూ తెలిపారు.

**- తల్లిదండ్రులకు విద్యార్థులు చెప్తే వార్డెన్ బెదిరిస్తున్నారు: నాన్ కో దుగినేపల్లి**



హాస్టల్లో జరుగుతున్న ఘటనలు ఇంటి వద్ద చెప్తే వార్డెన్ బెదిరిస్తూ ఉన్నారు అలానే తిడుతూ కొడుతున్నారు మీరు ఎందుకు ఇండ్ల వద్ద చెప్తున్నారు మేము చూసుకుంటాం గా అంటూ విద్యార్థులను వేధిస్తున్నారని తెలిపారు గతంలో కూడా హాస్టల్లో ఇలాంటి ఘటనే జరిగింది ఇది రెండవసారి వార్డెన్ ఫోన్ చేస్తే ఫోన్ తీయరు భయమేసి హాస్టల్ కి రావాల్సి వచ్చింది అసలు హాస్టల్లో విద్యార్థులను పట్టించుకోరు నాలుగైతే ఇండ్లకు వెళ్ళిపోతున్నారు.

**- నిబంధనలకు విరుద్ధంగా అమ్మాయిల హాస్టల్లోనికి మగవారిని ఎలా అనుమతిస్తున్నారు: డి.బాబు**

చంద్రుగొండ ఆశ్రమ హాస్టల్లోనే నిర్వాహకులు కుటుంభ సమేతంగా బస చేస్తున్నట్లు తెలుస్తుంది ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధం వార్డెన్ కు తన భర్తతో అప్పుడప్పుడు హాస్టల్లోనే తమకు కేటాయించిన రూములో ఉంటూ ఆ రోడ్లో వెళ్తున్న వారికి కనిపించడం అందరికీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది వార్డెన్ భర్త అయితే మగవారు కాదా వారికి ఈ నిబంధనలు వర్తించవా...అర్ధ రాత్రులు. జరగరాని ఏదైనా జరిగితే ఊహించుకోడానికే కష్టంగా అనిపిస్తుంది ఉన్నత అధికారులు హాస్టల్ల పై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి పెద్దలు చెప్పినట్లుగా ఇంటి దొంగను ఈశ్వరు డైన పట్టు కోలేరు అన్నట్లు ఈ ఆశ్రమ హాస్టల్ లో జరుగుతున్న ఘటనలు ఉన్నట్లు తెలుస్తుంది అని తెలిపారు.

## బార్ హాల్లో ఏలూరుకి సన్మానం...



**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త :** ఇటీవల డిప్యుటీ సీఈఓ గా పదోన్నతి పొందిన టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ను జిల్లా కోర్టులో సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటీ సీఈవో పదోన్నతుల్లో భాగంగా ఏలూరి సైతం డిప్యూటీ సీఈవోగా పదోన్నతి పొందారు ఈ నేపథ్యంలోనే కోర్టుకు విచ్చేసిన ఆయనను లాయర్లు మిత్రులు ఘనంగా సన్మానించారు. నిరంతరం ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ఏలూరు చేస్తున్న కృషిని వారు కొనియాడారు. మూడు దశాబ్దాలుగా ఏలూరి వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో పనిచేస్తూ సంఘ నాయకుడిగా ఎదిగారాన్నారు. మూడు దశాబ్దాల అనంతరం ప్రభుత్వ గుర్తింపు పొందిన టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆత్మీయులు శాలువాతో సన్మానించారు. ఖమ్మం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ సమావేశమందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జయపాల్, జిల్లా నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, బిట్టా ప్రవీణ్, ఫుడ్ సేఫ్టీ అధికారి లోకేష్, సీనియర్ న్యాయవాదులు కందాల క్రాంతి కుమార్, కర్లపూడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పముఖ కవి సిధారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు

**గాంధీచౌక్,ప్రభాతవార్త:** కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం2025 మన తెలంగాణకు చెందిన ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డికి లభించడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిధారెడ్డికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కరోనా మహమ్మారి మానవాళిని వణికించిన సందర్భాన్ని సిధారెడ్డి తన దీర్ఘ కవిత "అనిమేష"ద్వారా వివరించిన తీరును అభినందిస్తూ కేంద్ర ప్రభుత్వం సాహిత్య పురస్కారాన్ని ప్రకటించిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.తెలంగాణ మట్టివాసన తెలిసిన సిధారెడ్డి మనమందరం గర్వించదగ్గ గొప్ప కవి, రచయిత అని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు. మంజీరా రచయితల సంఘం ఏర్పాటు చేసి ఇతర సాహితీవేత్తలతో కలిసి తమ రచనలు, కవిత్వం ద్వారా ప్రజలలో చైతన్యాన్ని పాదుగొల్పారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన జరిగిన మహోద్యమంలో సిధారెడ్డి అగ్రభాగాన నిలిచారని ఎంపీ రవిచంద్ర కొనియాడారు.కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం సిధారెడ్డిని వరించడం ఆనందదాయకమని, ఇదేవిధంగా ఆయన మరెన్నో అవార్డులు అందుకోవాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షి స్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు, శుభాకాంక్షలు చెప్పారు.

## ర్యాగింగ్ కు బలైన పీజీ విద్యార్థిని

- కేయూ క్యాంపస్‌లో ఆత్మహత్యకు పాల్పడిన యువతీ
- చికిత్స పొందుతూ మృతి
- బనిగండ్లపాడులో విషాదం

**మధిర/ఎర్రుపాలెం మార్చి 16 ప్రభాతవార్త:** సీనియర్ల ర్యాగింగ్ కు



మానసికంగా కృంగిపోయిన యువతి ఆత్మహత్య యత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామానికి చెందిన కుటుంబం మధిర పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటుంది. వీరికి ఇరువురు పిల్లలు కూతురు శ్రీవిద్య (19) కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ లో ఎంఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. సీనియర్స్ క్యాంపస్లో ర్యాగింగ్ కు పాల్పడడంతో మనస్థాపానికి గురైన ఈమె ఈ నెల 8న ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ క్రమంలో అస్వస్థతకు గురైన ఆమె తన తల్లికి సమాచారం అందించడంతో రెండు రోజుల క్రితం ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు రిఫర్ చేయడంతో చికిత్స పొందుతూ ఆమె సోమవారం మృతి చెందారు. ఈమె మృతి చెందిన సమాచారంతో సహచర మిత్రులు కుటుంబ సభ్యుల్లో విషాదం నెలకొంది. ఈ సంఘటనపై ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేయూ క్యాంపస్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సామాన్యులపై ధరాఘాతం

- మోడీ తీరే ధరల పెరుగుదలకు కారణం
- సిపిఐ నిరసన కార్యక్రమంలో బాగం

**ఖమ్మం టౌన్,మార్చి 16 ,ప్రభాతవార్త:**

ట్రంప్ యుద్ధ కాంక్ష భారతదేశంలో సామాన్యులపై తీవ్ర ప్రభావం చూపుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావుఆరోపించారు. గ్యాస్ ధరలతో పాటు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తుల ధరలు క్షీణిస్తున్నాయని ఆయన తెలిపారు. గ్యాస్ సహా ధరల పెరుగుదలను నిరసిస్తూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేడ్కర్ సెంటర్ వద్ద నిరసన తెలియజేశారు. ధరలను తగ్గించాలని కేంద్ర విధానాలే ధరల పెరుగుదలకు కారణమని నినదించారు. ఈ ఆందోళను ఉద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ సంపదపై కన్నెసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంపన్న దేశాలపై దాడులు చేసి అక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆ క్రమంలోనే ఇజ్రాయెల్తో చేతులు కలిపి ఇరాన్పై దాడులు చేస్తున్నారన్నారు. మోడీ అలీన దేశపు ప్రధానిగా యుద్ధాన్ని నివారించకపోగా యుద్ధం వల్ల ఎదురయ్యే విపత్కర పరిస్థితులను అంచనా వేయడంతో వైఫల్యం చెందారని ఆయన ఆరోపించారు. దిగుమతుల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో వైఫల్యం చెందిన కారణంగానే ధరలు పెరిగాయని హేమంతరావు తెలిపారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించాలన్నారు. ఇతర దేశాలకు ఎగుమతులు చేసే వాటి ధరలు గణనీయంగా తగ్గిపోతున్నాయని ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోతుండడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన తెలిపారు. యుద్ధం ఆగకపోతే రసాయనిక ఎరువుల ధరలు పెరగడంతో పాటు కొరత ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ధరల పెరుగుదలతో సామాన్యులు నానా ఇబ్బందులు పడుతున్నారని తక్షణం ధరలను తగ్గించే చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. మోడీ ట్రంప్ ముందు మోకారిల్లుతూ దేశ ప్రజల గురించి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, మిడికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు పుచ్చకాయల సుధాకర్, గాదె లక్ష్మి నారాయణ, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, బానోత్ రాంకోటి, ఎస్కె సైదా, మడుపల్లి లక్ష్మణ్, శ్రవణ్, చింతల రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు తమ వాహనాలను ఎల్లప్పుడూ మంచి కండీషన్లో ఉంచుకోవాలి

**– పోలీసు వాహనాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, మార్చి 16 ప్రభాతవార్త:** పోలీస్ వాహనాలు నడిపే డ్రైవర్లు తమ వాహనాలను ఎల్లప్పుడూ మంచి కండీషన్లో ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, ఇతర అధికారుల వాహనాలను తనిఖీ చేశారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ వాహనాల రవాణాధికారి ఆర్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పోలీస్ వాహనాలను ఎస్పీ తనిఖీ చేశారు. దీనిలో భాగంగా జిల్లాలోని పోలీస్ డ్రైవర్స్ సమస్యలు,డ్యూటీలో భాగంగా వారి పనితీరును గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి వెహికల్ కండిషన్ను ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. పోలీస్ శాఖలో డ్రైవర్లుగా పనిచేసే వారు ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ అధికారులు,సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడంలో పోలీసు వాహనాల డ్రైవర్ల పాత్ర చాలా కీలకమని అన్నారు. ప్రతీ డ్రైవర్ కు తమ వాహన పనితీరు గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డ్రైవర్లు తమ విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహన తనిఖీల సమయాల్లో తగు



జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో విధులు నిర్వర్తించేటప్పుడు ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.విధుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహారిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు.విధుల పరంగా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్ఐ ఎంటిఓ సుధాకర్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఫిజికల్ కండిషనింగ్ డ్రైవ్

**– పాల్వంచలో టీజీఎస్పీఎఫ్ సిబ్బంది 5 కిలోమీటర్ల పరుగు**

**పాల్వంచ టౌన్,మర్చి 16,ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 2026 కార్యక్రమంలో భాగంగా టీజీఎస్పీఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో ఫిజికల్ కండిషనింగ్ డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమం డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,ఐపీఎస్ ఆదేశాల మేరకు,కేటీపీఎస్ అడిషనల్ కమాండెంట్ మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో భాగంగా టీజీఎస్పీఎఫ్ యూనిట్ పాల్వంచ పరిధిలో ఐదు కిలోమీటర్ల పరుగు నిర్వహించారు.ఈ పరుగులో అడిషనల్ కమాండెంట్ పి.కోటేశ్వరరావు,



అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.చంద్రశేఖరరావు,ఇన్స్పెక్టర్ డి.కిరణ్ తో పాటు మొత్తం 83 మంది ఎస్పీఎఫ్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# భక్తుల సేవలో "ప్రభుత్వం" నినాదంతో సేవలు..

**– రాములోరి కల్యాణానికి సీఎం రాక...**

**– సీఎం పర్యటనకు భారీ ఏర్పాట్లు చేయాలని ఆదేశం**

**– భద్రాద్రి ఆలయ పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన**

**– ఉగాది నాటికి కొత్తగూడెం భద్రాద్రి ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి**

**– జిల్లాలో ఎయిర్పోర్ట్ కు అనుకూల భూమి గుర్తించండి**

**– ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీపై రైతులకు అవగాహన కల్పించాలి**

**– భద్రాద్రి అభివృద్ధిపై మంత్రి తుమ్మల ఫోకస్**

**– మంత్రి తుమ్మలతో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ భేటీ**

కొత్తగూడెం, మార్చి 16 ప్రభాతవార్త: శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. భద్రతా ఏర్పాట్లు, రవాణా, భక్తులకు సౌకర్యాలు, వసతి తదితర అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి తుమ్మలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ భేటీ అయ్యారు. భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి మంత్రి తుమ్మల కీలక దిశానిర్దేశం చేశారు. ఈ భేటీలో పలు కీలక భద్రాద్రి రామాలయ అభివృద్ధి పనుల పునర్నిర్మాణం, మోలిక సదుపాయాల ప్రాజెక్టులు, సాగునీటి పనులు, భూసేకరణ, రైల్వే లైన్ పనులు, పర్యాటక అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల సేవలో ప్రభుత్వం అనే నినాదంతో ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. సకల సౌకర్యాలతో కళ్యాణం వీక్షి ంచేలా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

**– ఆలయ పనులకు సిఎం శంకుస్థాపన....**

భద్రాచలం ఆలయ అభివృద్ధిలో భాగంగా 300 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, తొలి విడతలో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న భద్రాద్రి ప్రాకారం నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి జిల్లాకు రానున్న నేపథ్యంలో కొత్తగూడెం నుంచి భద్రాచలం వరకు డివైడర్లు ,సెంటర్ లైటింగ్, పూల మొక్కలు సుందరీకరణ పనులు ఉగాది నాటికి పూర్తి చేసేలా ముమ్మరంగా చేపట్టాలన్నారు. జిల్లాలో సాగునీటి విస్తరణకు కీలకమైన సీతారామ డిస్ట్రిబ్యూటరీ పనులకు అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. భూసేకరణ



పూర్తయితే ప్రాజెక్టు పనులు వేగవంతమై రైతులకు త్వరగా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులో యాతాలకుంట టన్నెల్లో మిగిలిన సుమారు 100 మీటర్ల పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 50 వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**– పాండురంగాపురం-మల్కాన్ గిరి రైల్వే లైన్కు ప్రాధాన్యం..**

భద్రాద్రి అభివృద్ధికి కీలకమైన పాండురంగాపురం -మల్కానగిరి రైల్వే లైన్కు అనుమతి లభించిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో సారపాక వరకు భూ సేకరణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ రైల్వే లైన్ పూర్తయితే దక్షణ అయోధ్యగా ఉన్న భద్రాద్రి ప్రాంతంలో సాంస్కృతిక శోభ వెల్లి విరుస్తుందని, పర్యాటక రంగానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం లభిస్తుందని మంత్రి తెలిపారు. అలాగే జిల్లాలో కీలకంగా ఉన్న బిపిఎల్ , హెవీ వాటర్ ప్లాంట్ల, కు కూడా రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణ త్వరితగతిని పూర్తిచేసేలా చూడాలన్నారు.

**– జిల్లాలో ఎయిర్పోర్ట్కు అనుకూల భూమి గుర్తింపు...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు చోట్ల విమానాశ్రయాలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని అక్కడ ఏర్పోర్ట్ అథారిటీ ఆప్రాంతాలను తిరస్కరించిందని, భద్రాచలం, కొత్తగూడెం, మధ్య ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అనుకూలమైన భూమిని గుర్తించాలని మంత్రి కలెక్టర్ను ఆదేశించారు. దీనిపై సంబంధిత శాఖలు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. కొత్తగూడెం-భువనగిరి రహదారి పరిధిలో భద్రాద్రి జిల్లాలో ఉన్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడి వ్యాపార కార్యకలాపాలు పెరుగుతాయని తెలిపారు.

**– ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన....**

రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ సాగుకు అందిస్తున్న సబ్సిడీలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మంత్రి తుమ్మల సూచించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన ఈ కీలక ప్రాజెక్టుల అమలుపై అధికారులతో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.




# ఐక్యతతోనే బలమైన సమాజ నిర్మాణం సాధ్యం

**– రంజాన్ పవిత్ర మాసం మానవాళికి క్రమశిక్షణ, దాతృత్వాన్ని నేర్పుతుంది**

**– ఇఫ్తార్ విందులో పాల్గొన్న సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్**

**కొత్తగూడెం టౌన్, మార్చి 16 ప్రభాతవార్త:** ఐక్యతతోనే బలమైన



సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని, ఆదిశగా ప్రతిఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పట్టణపరిధిలోని రామవరం జామా మసీద్ఖిలో సోమవారం జరిగిన ఇఫ్తార్ విందుకు అయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి ఒక అద్భుతమైన మార్గమని, ఉపవాస దీక్షలు మనిషిలో ఆధ్యాత్మిక చింతనను మరియు సహనాన్ని రెట్టింపు చేస్తాయని పేర్కొన్నారు. గంగాజమున తహజీబ్కు ప్రతీకగా నిలిచే ఇఫ్తార్ విందులు కులమతాలకు అతీతంగా ప్రజల మధ్య ప్రేమను, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన వివరించారు. సమాజంలో శాంతియుత వాతావరణం వర్ధిల్లాలని, పేదలకు సహాయం చేయడం ద్వారానే పండుగ పరమార్థం సిద్ధిస్తుందని ఉద్ఘాటించారు. ముస్లిం సోదరులందరూ ఈ పవిత్ర మాసంలో ఆయురారోగ్యాలతో, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, నాయకులు నయీమ్ ఖురేషి, ఎస్ కె ఫహీమ్, మునిగడప వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి శంకర్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతుల ఉత్తర్వులు అందజేసిన ఏరియా జీఎం

**రుద్రంపూర్, మార్చి 16 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఎన్సిడబ్ల్యూఏ ఉద్యోగులకు 2025 సెప్టెంబర్ 1 నాటికి అర్హత కలిగిన వారికి టైం రేటెడ్ ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం నలుగురు ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారు వారిని ఈరోజు జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేంరాజు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం సెప్టెంబర్ టైం రేటెడ్ ప్రమోషన్లు అందజేస్తామని అందులో భాగంగా ఈరోజు అర్హత కలిగిన ఉద్యోగులకు ఉత్తర్వులు అందిస్తున్నమని, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధుల యందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని, వారికి కేటాయించిన విధులను రక్షణతో చేసి కంపెనీ పురోభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఈరోజు ఉత్తర్వులు అందుకునే ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎజిఎం(ఫైనాన్స్), (సి.ఎం.ఓ.ఏ.ఐ )జనరల్ సెక్రటరీ ఉపేందర్, ఏజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఇతర విభాగాల అధిపతులు, ఆఫీస్ సిబ్బంది, ఉత్తర్వులు తీసుకొనుటకు వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.



# బట్టి విక్రమార్కపీపుల్స్ మార్చ్ పూర్తయి నేటికీ మూడేళ్లు

**మార్చి 16. ప్రభాతవార్త ఎర్రుపాలెం:**

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నేటికి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. నాటి సిఎల్పీ నేత,నేటి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పిప్పిరి గ్రామంలో నాడు వేసిన తొలి అడుగు, నియంత కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామం నుండి చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నేటి కి ది. 16.03.2026 మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సంబరాలను ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు కేక్ కట్ చేశారు. అనతరం స్వీట్లు పంపిణి చేసి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు శీలం శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకట క్రిష్ణారావు, పంబి సాంబ శివరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు తలపురెడ్డి నాగిరెడ్డి, మైనార్టీ సెల్



అధ్యక్షులు షేక్ జానీ బాషా, ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, ఎర్రుపాలెం సర్పంచ్ నంద్రు అశ్వినీ, ఆత్మకమిటి డైరెక్టర్లు కంచర్ల వెంకట నర్స య్యా, షేక్ ఇస్మాయిల్, బాణవత్ శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గూడేటి బాబురావు, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, మండల లీది సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ శీలం వెంకట రామిరెడ్డి, మండల నాయకులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, నన్నపనేని రామారావు, ఓబులరెడ్డి గోపాల్ రెడ్డి, మొగిలి అప్పారావు, దేవరకొండ వెంకట రత్నం, నాగిరెడ్డి శ్రీను, దేవరకొండ రవి, పగిడిపల్లి ఏసురత్నం, గడ్డల రాజరత్నం, దేవరకొండ అనిల్ కుమార్, బండ్ల ఆత్మ, దేవరకొండ ప్రసాద్, నాగిరెడ్డి, దేవరకొండ ప్రభాకర్, నంద్రు రాజా, నంద్రు కిరణ్ కుమార్, కనకరత్నం తదితరులు నాయకులు పాల్గొన్నారు...

# వెంకటాపురంలో సీతమ్మకు నివాళులర్పించిన మాజీ ఎంపీ రేణుక చౌదరి


**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కందుల పుల్లయ్య మాతృమూర్తి సీతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రేణుక చౌదరి వెంకటాపురం గ్రామానికి చేరుకుని సీతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సీతమ్మ మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయ గతిని మార్చిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

## - కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

**మధిర మార్చి 16 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఏర్పాటైన రాష్ట్రంలో పదేళ్లపాటు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ప్రజలకు భరోసాను కల్పించే దిశగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం పార్టీ శ్రేణులు వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ మండల అధ్యక్షులు మిర్యాల రమణ గుప్త సూరంశెట్టి కిషోర్, బ్లాక్ వేణు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేకును కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదేళ్లపాటు వెనకబాటుకు గురైన తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలు దళితులు బడుగు బలహీన వర్గాల సంక్షేమంతో పాటు అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాల అభివృద్ధి కోసం2023 మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని బజారహత్నూర్ మండలం పిప్పిరి గ్రామం నుంచి సీఎల్పీ నాయకుడిగా ప్రారంభించిన పాదయాత్ర, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు 1364 కిలోమీటర్లు సాగింది. ఈ ప్రయాణం కాంగ్రెస్ పార్టీపై నమ్మకం, విశ్వాసం, భరోసా పెంచి తెలంగాణలో ప్రజల ప్రభుత్వం ఏర్పడేందుకు మార్గం సుగమం చేసింది అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారానే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్న ఆశయ లక్ష్యంతో ఆదివాసి గ్రామాలు అడవుల్లో109 రోజులపాటు పాదయాత్ర



నిర్వహించి ప్రజల్లో భరోసా కల్పించడమే కాక రాష్ట్రంలో రాజకీయ మార్పుకు ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు ఈ పీపుల్స్ మార్చ్ నాందిగా నిలిచిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయా ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేసిన ఘనత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకే దక్కిందని అన్నారు పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, సమస్యలు ప్రత్యక్షంగా చూసిన సందర్భంలో ఇచ్చిన హామీలే నేడు సుపరిపాలనకు తొలి అడుగులుగా మారాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత వైస్ చైర్మన్ కోన ధని కుమార్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు దేవి శెట్టి రంగా,వంశీ కోట డేవిడ్ కర్నాటి రామారావు దుంప ఉద్దన్ రెడ్డి బుల్లెద్దు రాజేంద్ర మాగం ప్రసాద్ తలుపుల వెంకటేశ్వర్లు సాలిక సురేష్, బాజీ జహంగీర్ ఎన్నం కోటేశ్వరరావు అద్దంకి రవి ఈది అనిల్కుమార్ తూమాటి నవీన్ రెడ్డి లతోపాటు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు దెందుకూరు పిహెచ్సిలో వైద్య శిబిరం

**మధిర మార్చి 16 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం ప్రత్యేక వైద్య బృందం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వైద్యాధికారి పృధ్వి నాయక్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99ప్రోగ్రాం లో భాగంగా మంగళవారం ఉదయం 9గంటలకు పిహెచ్సి ప్రాంగణం లో ప్రత్యేక వైద్య నిపుణులు ఎమ్డీ జనరల్ మెడిసిన్ , కంటి ఎముకలు కీళ్ల వైద్యులు, దంత కంటి, చిన్నపిల్లల, స్త్రీల వ్యాదు లు నిపుణులు హాజరు కానున్నారనీ తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని పరిధిలోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య అధికారి కోరారు.

# విద్యార్థుల సంక్షేమానికి ఉపాధ్యాయుల సేవ..

## – గుట్టగూడెం పాఠశాలలో విద్యార్థులకు వస్తువుల పంపిణీ

**ములకలపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముకమామిడి పంచాయతీ ఎంపియుపిఎస్ గుట్టగూడెం పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువులను ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ృ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. అలాగే ఏడవ తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్సులను పంపిణీ చేశారు. ఈ వస్తువులను ఉపాధ్యాయులు తమ స్వంత నిధులతో కొనుగోలు చేసి అందజేయడం విశేషం.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ృ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి భవిష్యత్తు సాధించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గూగులోతు బద్రు నాయక్ పాఠశాలలో ఉన్న సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం, ప్రహరీ గోడ నిర్మాణం, ˊమన ఊరు – మన బడ్డి పెండింగ్ పనులను పూర్తి చేయడం,



వర్షాకాలంలో నీరు నిల్వ కాకుండా గ్రావెల్ వేయడం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ విషయాలపై సర్పంచ్ సానుకూలంగా స్పందిస్తూ స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ృ – రామకృష్ణ దంపతులను ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కీసర రాంబాబు, బట్టు లక్ష్మణ్, ఆంగోత్ శ్రీను, గుగులోతు కృష్ణ, వాడే రామచంద్రు,ఆర్కే, గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# మధిర సర్కిల్లో విశారదన్ మహారాజ్

## - రాష్ట్ర సరిహద్దు దాటించిన పోలీసులు

**మధిర మార్చి 16 ప్రభాతవార్త :**



సామాజిక ఉద్యమకారుడు ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల సమస్యలపై పోరాటం చేస్తున్న డా.విశారదన్ మహారాజ్ ను సోమవారం మధిర సర్కిల్ కు తీసుకువచ్చారు. జిల్లా కేంద్రంలో వెలుగుమట్ల భూదాన్ భూముల లో నష్టపోయిన అందరికీ న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందించేందుకు గాను సోమవారం బాధితులతో కలిసి వెళ్లేందుకు వచ్చిన ఆయనను ముందస్తు చర్యల్లో భాగంగా కొనిజర్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుండి వైరాకు తీసుకు వచ్చిన పోలీసులు ఆ తర్వాత మధిర సర్కిల్ పరిధిలోని మధిర రూరల్ టౌన్ పోలీస్ స్టేషన్లలో కొంతసేపు ఉంచి అనంతరం జిల్లా, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు దాటించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో వదిలిపెట్టారు. ఆయనను ముందస్తు అరెస్టు చేసి స్టేషన్లకు తరలిస్తున్న క్రమంలో ఆయన వెంట వచ్చిన టిసి సంఘం నాయకులు పోలీసులను మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అడ్డుకునేందుకు ప్రయత్నించారు. పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడకుండా పోలీసులు వ్యవహరించారు. ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో విషాదరన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో పేద వర్గాలకు చెందిన ప్రజలకే అన్యాయం చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. వెలుగుమట్ల భూదాన్ భూముల విషయంలో ప్రభుత్వానికి సంబంధం లేదని అక్రమంగా జిల్లాకు చెందిన మంత్రులు జోక్యం చేసుకొని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి ని రోడ్డుపై పడవేశారని విమర్శలు చేశారు. బాధ్యతాయుతమైన పౌరునిగా వారికి జరిగిన అన్యాయం పై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసి పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి భూదాన్ భూముల్లో ఇల్లు కూల్చివేతలకు గురైన వారికి న్యాయం చేయాలని కోరేందుకు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ప్రశ్నిస్తూనే ఉంటామని న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని విషాదరన్ పేర్కొన్నారు. ఆంధ్ర సరిహద్దు ప్రాంతం నుండి ఆయన తన అనుచరులతో కలిసి కొంత వాహనంలో హైదరాబాద్ బయలుదేరు వెళ్లారు.

# జమలాపురం వెంకన్న వారి హుండీల లెక్కింపు

**మార్చి 16, ప్రభాతవార్త ఎర్రుపాలెం:**



తెలంగాణ .తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీలను జిల్లా దేవాదాయశాఖ అధికారి ఆర్ సమత పర్యవేక్షణలో సోమవారం లెక్కించారు.52 రోజులకు గాను 22 లక్షల 63 వేల 330 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈవో జగన్మోహన్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉప్పల విజయ దేవశర్మ, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ,మురళి మోహన శర్మ,సీనియర్ అసిస్టెంట్ డి సోమయ్యా, జూనియర్ అసిస్టెంట్ ఇ కృష్ణ ప్రసాద్,ఆలయ అర్చకులు,సిబ్బంది,శ్రీ వెంకటేశ్వర సేవాసమితి సభ్యులు,శ్రీ సత్య సాయి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

**- గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం, మార్చి 16 ప్రభాతవార్త:**
ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్ లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబజార్ ప్రాంతంలో నివాసం ఉంటున్న సాంబ పూర్ణచంద్రరావు (తండ్రి: వెంకటేశ్వర్లు) తమకు కొత్తగూడెం పట్టణ పరిధిలోని గాజులరాజా బస్తీ, విశ్వనాథ కాలనీ, హౌస్ నం.169/ఏ వద్ద 0.22 కుంటల పట్టా భూమి ఉందని తెలిపారు. ఆ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి గృహ నిర్మాణం చేపడుతున్నారని, కావున తగిన చర్యలు తీసుకొని తమ భూమిని తిరిగి తమకు అప్పగించాలంటూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ఎండార్స్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సాయినగర్ కాలనీకి చెందిన ప్రజలు తమ కాలనీ సుమారు 35 సంవత్సరాల క్రితం ఏర్పడినప్పటి నుండి సీసీ రోడ్డు నిర్మాణం కోసం అనేకసార్లు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు రోడ్డు నిర్మాణం జరగలేదని తెలిపారు. 2019లో రూ.20 లక్షలు మంజూరైనట్లు చెప్పినప్పటికీ డ్రైనేజీ మరియు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని పేర్కొంటూ వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవోకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం రాజాపురం గ్రామానికి చెందిన అశోక్ తమ గ్రామంలో సుమారు 10 సంవత్సరాల క్రితం మిషన్ భగీరథ ట్యాంక్ ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు సక్రమంగా నీటి సరఫరా జరగలేదని తెలిపారు. గ్రామంలో ఉన్న రెండు బోర్లు కూడా ప్రస్తుతం పనిచేయడం లేదని పేర్కొంటూ వేసవి కాలంలో త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు మిషన్ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరించడంతో పాటు బోర్లను మరమ్మతు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం మిషన్ భగీరథ అధికారులకు ఎండార్స్ చేశారు. మణుగూరు మండలం విట్టల్‌రావు నగర్‌కు చెందిన రావుల రాములు (తండ్రి: లేటు నారాయణ) తమకు తిర్లాపురం గ్రామ సర్వే నం.16/23/ఏ లో ఐదు ఎకరాల భూమి ఉందని తెలిపారు. తమ తండ్రి మరణానంతరం కుటుంబ సభ్యులు ఆ భూమిని తమ పేర్లతో సర్వే చేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొంటూ వివాదంలో ఉన్న భూమిపై సర్వే ప్రక్రియతో పాటు భూమి పరిహారం చెల్లింపులు తాత్కాలికంగా నిలిపివేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం భూసేకరణ అధికారులకు ఎండార్స్ చేశారు. ములకలపల్లి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న ఉకంటి రవికుమార్ (తండ్రి: వెంకట్రావు) గత రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో పాలకవర్గాలు లేని సమయంలో నిర్వహించిన ఖర్చులు మరియు అప్పుల వివరాలను గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో ప్రజలకు తెలియజేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా పంచాయతీ అధికారికి ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా పనిచేయాలి...

**- నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**





**కొత్తగూడెం క్రైమ్, మార్చి 16 ప్రభాతవార్త:**
పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్హెచ్ఓ లు,కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు.ఏవైనా సందేహాలు తలెత్తితే డీసీఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు.కేసు నమోదయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతీ విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు. ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటి సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు. 5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కేసులకు సంబంధించిన ఫైళ్ళను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు.నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సాగులో ఉన్న పోడు భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి

**- విద్యుత్ కనెక్షన్లకు అటవీశాఖ క్లియరెన్స్ ఇవ్వాలి...**



**లక్ష్మీదేవిపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:**
లక్ష్మీదేవిపల్లి మండలంలో సాగులో ఉన్న పోడు భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించి, రైతులు సాఫీగా సాగుచేసుకునే వెసులుబాటు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి కోరారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో పోడు రైతులు డిఎఫ్ఓ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు మంజూరు చేసిన నేపథ్యంలో, ఆ భూముల్లో సాగుకు అవసరమైన విద్యుత్ కనెక్షన్లు పొందేందుకు అటవీశాఖ అధికారులు సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ శాఖ అధికారులు కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, అటవీశాఖ నుంచి సాంకేతికపరమైన క్లియరెన్స్ అందకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పోడు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న రైతుల పరిస్థితిని మానవీయ కోణంలో ఆలోచించి, తక్షణమే అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని అధికారులకు విన్నవించారు. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి, అటవీశాఖ అధికారులు సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. అనంతరం డిమాండ్ల వినతిపత్రాన్ని డిఎఫ్ఓకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సర్పంచులు జలీల్ పాషా, లింగయ్య, తాటి లక్ష్మణ్, రాంబాబు, ఈసం కృష్ణ, కారం నరేష్, జి. కనకరాజు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# దేశ ప్రయోజనాలను అగ్రరాజ్యానికి తాకట్టు పెడుతున్న కేంద్రం

**- కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతో సామాన్యుడిపై పెరుగుతున్న ధరల భారం**

**- నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను తక్షణమే నియంత్రించాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం టౌన్, మార్చి 16 ప్రభాతవార్త:**



దేశ ప్రయోజనాలను అగ్రరాజ్యానికి కేంద్రం తాకట్టు పెడుతోందని, ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌ది యుద్ధోన్మాదమని, ఈ చర్యలు ప్రపంచ శాంతిని తీవ్రంగా విచ్ఛిన్నం చేస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా విమర్శించారు. దేశవ్యాపిత నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండు సెంటర్లో మానవహారం చేపట్టి ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నా కేంద్రం మౌనం వహించడం శోచనీయమని, అమెరికా ఒత్తిళ్లకు లొంగి కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తోందని మండిపడ్డారు. భారత ప్రభుత్వ ఆహ్వానం మేరకు నావికా విన్యాసాలకు వచ్చి వెళుతున్న ఇరాన్ నౌకను దేశ సముద్ర తీరంలో అమెరికా కూల్చివేస్తే కేంద్ర ప్రభుత్వం కనీసం ఖండించకపోవడం సిగ్గుచేటని, 160 మంది పిల్లలను బలి తీసుకున్నప్పుడు అమెరికా ఒత్తిడితో మాట్లాడకుండా మోకరిల్లడం దేశ సార్వభౌమాధికారానికి భంగకరమని విమర్శించారు. దేశ ప్రయోజనాలను అగ్రరాజ్యానికి తాకట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతో సామాన్యుడిపై ధరల భారం పెరుగుతోందని, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్యుల వంటింటిపై మోయలేని భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ధరల పెరుగుదలను నియంత్రించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సామ్రాజ్యవాద దేశాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న కుట్రలను ప్రపంచ దేశాలన్నీ ఏకమై తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు ఎం ధనలక్ష్మి, కె రత్నకుమారి, నిర్మల, గోపి కృష్ణ, పి ధనలక్ష్మి, ధర్మరాజు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఆకాంక్ష, వాడే రాములు, మంద నాగలక్ష్మి, సత్యనారాయణాచారి, విజయలక్ష్మి, యాసుఫ్, షాహీన్, కైసర్, అబ్బులు, రాకేష్, సింగిరాల రమేష్, లక్ష్మీనారాయణ, మండల రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారిణి**



**ఖమ్మం మార్చి 16, ప్రభాతవార్త :**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ప్రజల అర్జీలను స్వీకరించారు.తల్లాడ మండలం మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కే. కిరణ్ కుమార్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పక్కనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ బీసీ హాస్టల్ భవనంలోకి మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణ వేదిక నుంచి ఖమ్మం మూడవ టౌన్ ప్రాంతం గాంధీ చౌక్ లో ఉన్న ఈద్గాను మరమ్మత్తులు, గోడ నిర్మాణం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.వైరా మండలం కోష్టాల గ్రామానికి చెందిన వార్డు సభ్యులు వి. సాంబయ్య గ్రామ సర్పంచ్ తన ఇష్టానుసారంగా నర్సరీ మొక్కలను పెంచుతున్నారని గ్రామానికి నష్టం జరుగుతుందని నివారించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా ఎంపిడిఓ/డి.ఎల్.పి.ఓ. కు రాస్తూ విచారించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఇఫ్తార్ విందు

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 16, ప్రభాతవార్త:**
రంజాన్ మాసం సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ముస్లిం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ సోదరులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ముస్లిం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ వారికి ఇఫ్తార్ ను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్



యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్ పోర్ట్ ఇన్చార్జ్ సందీప్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ముందస్తు ఉగాది రంజాన్ వేడుకలు





**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో ఉన్న కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి నిష్టాశర్మ గారు కార్యక్రమానికి హాజరై విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. అన్ని మతాల సారం ఒకటే భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశం అని ఉగాది మరియు రంజాన్ పండుగల యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఖర్జూర పండ్లు అదేవిధంగా ఉగాది పచ్చడిని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నరసయ్య, ఆర్ ఐ కామరాజు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. .

# సోదర భావానికి ప్రతీక ఇఫ్తార్..

**- మస్జిద్ ఏ ఖుబా పాండంగాపురం ఇఫ్తార్‌లో రఘునాథ్ పాలెం రఘునాథ్ పాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్..**

**ఖమ్మం, టౌన్ మార్చి16,ప్రభాతవార్త:** సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందులని రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ సిఐ ఉస్మాన్ షరీఫ్ అన్నారు.. సోమవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోనీ పాండురంగాపురం రెండవ డివిజన్లో గల మస్జిద్ ఏ ఖుబా లో పాల్గొని ఆయన మాట్లాడారు.. శాంతి సౌభ్రాతృత్వాలకు క్రమశిక్షణకు, సహనంకు రంజాన్ మాసం ఎంతో పవిత్రతతో కూడుకున్నదని, ఐదు పూటల నమాజ్ తో పాటు రంజాన్ ప్రత్యేక తరావీహ్ నమాజు ప్రతి ఒక్కరు ఆచరిస్తూ అల్లాను అల్లాహ్ ను వేడుకుంటూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో మనమందరం నడుచుకుందామని ఆయన అన్నారు. ఇఫ్తార్ విందు అనంతరం నమాజు చేసుకొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈకార్యక్రమంలో



మస్జిద్ ఏ ఖుబా సదర్ (ప్రెసిడెంట్ ) ఎండి ఫయాజ్, పూర్వ సదర్ అఫ్జల్మియా, సలీం, మస్జిద్ మత పెద్ద గులాం రబ్బాని, ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ నాయకులు షేక్ ఇబ్రహీం, టైలర్ హుస్సేన్ భాయ్, ఇంటెలిజెన్స్ ఎస్ ఐ షేక్ రహీం, కరాటే ఖాసీం, జర్నలిస్ట్ జానిపాషా, షేక్ రజిమ్, పోలీస్ చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఆర్టీసీ శుభవార్త

**గాంధీచౌక్ ,ప్రభాతవార్త :** టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపో నుంచి వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో జరిగే ఏడు వారాల వెంకన్న స్వామి దర్శనానికి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శివప్రసాద్ తెలిపారు.భక్తులు భారీగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్తున్న నేపథ్యంలో, ఖమ్మం డిపో నుంచి ప్రతి శుక్రవారం రాత్రి ప్రత్యేక డీలక్స్ బస్సు నడపాలని నిర్ణయించారు. ఈ బస్సు ఖమ్మం నూతన బస్టాండ్ నుండి ప్రతి శుక్రవారం (20032026) రాత్రి 8.గంటలకు బయలుదేరి, శనివారం తెల్లవారుజామున 2.గంటలకు వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంటుంది.భక్తులందరూ స్వామివారి దర్శనం చేసుకున్న అనంతరం ఉదయం వాడపల్లి నుంచి తిరిగి బయలుదేరి ఖమ్మం చేరుకుంటారు. ఈ సర్వీసుకు రాను–పోను పూర్తి ట్రిప్ ఛార్జీ పెద్దలకు రూ.900, పిల్లలకు రూ.470గా నిర్ణయించారు.ఖమ్మం, వైరా, తల్లాడ, కల్లూరు పరిసర ప్రాంత భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.మరింత సమాచారం కోసం 9136446666 నంబర్‌కు ఫోన్ చేస్తే వివరాలు అందించడంతో పాటు ఇంటి వద్ద నుంచే సీటు బుకింగ్ సౌకర్యం కూడా కల్పిస్తారు. అలాగే ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ కోసం ఆర్ టీసీ వెబ్‌సైట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు.




# మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు సమర్పించాలి

**- ఈడీ ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు**

**ఖమ్మం మార్చి 16, ప్రభాతవార్త :**
మార్చి 24 లోపు ఎస్సీ యువతీ, యువకులు స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు సమర్పించాలని ఈడీ ఎస్సీ కార్పోరేషన్ నవీన్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ ఎస్సీ యువతీ, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు పథకాలను ఆమోదించి దరఖాస్తులు ఆహ్వానిస్తుందని అన్నారు.అర్హులైన షెడ్యూల్డ్ కులాలకు చెందిన యువతీ, యువకులు స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల వయస్సు, వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయస్సు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమానికి 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు, వేతన ఉపాధి కార్యక్రమాలకు 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉండాలని తెలిపారు. గత 5 సంవత్సరాలలో ఎస్సీ కార్పొరేషన్ నుండి లబ్ధి పొందిన కుటుంబాల వారు అనర్హులు అవుతారని, అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు ఆధార్, రేషన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు (గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలు) మించి ఉండకుండా ఉండాలని, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు) , పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలని) దివ్యాంగ అభ్యర్థులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో అభ్యర్థులు తమ దరఖాస్తును నమోదు చేయాలని అన్నారు. నిరుద్యోగ ఎస్సీ యువతీ, యువకులు మార్చి 24లోగా తమ దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ నమోదు చేయాలని, ఈ అవకాశాన్ని అర్హులైన నిరుద్యోగ ఎస్సీ యువకులు వినియోగించుకోవాలని ఈడీ ఎస్సీ కార్పోరేషన్ ప్రకటనలో పేర్కొన్నారు.

# జెవివి ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మోరంపూడి సత్యనారాయణ మృతి

**గాంధీచౌక్,మార్చి 16,ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లా జన విజ్ఞాన వేదిక మాజీ ప్రధాన కార్యదర్శి మోరంపూడి సత్యనారాయణ సోమవారం మృతి చెందారు.. ఆయన మృతికి జెవివి జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపింది. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపింది. సత్యనారాయణ జన విజ్ఞాన వేదిక పర్యావరణం, వ్యవసాయ వ్యవసాయం సబ్ కమిటీ కన్వీనర్ గా నూతన వ్యవసాయ పద్ధతులను ప్రచారం చేయడంతో పాటు తన సొంత వ్యవసాయ క్షేత్రంలో నూతన వంగడాలు నూతన పద్ధతులను అమలు చేసేవారు. అలాగే బిటి పత్తి విత్తనాలను వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వేణుగోపాలరావు సహకారంతో తయారు చేయించి కేజీ కేవలం 100 రూపాయలకే మన జిల్లా రైతులకు అందజేశారు. 1990 నుండి నిర్వహించబడిన అక్షరాస్యత ఉద్యమంలో జోనల్ కోఆర్డినేటర్ గాను, రిసోర్స్ పర్సన్ గాను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి వేలాది మందిని అక్షరాసులుగా చేయడంలో తన వంతు పాత్రను పోషించారు. తల్లాడ ,కల్లూరు ప్రాంతాల్లో ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ ప్రారంభకులలో ఆయన ఒకరు. గణిత ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయుడిగా, ఎంఈఓ గా తన బాధ్యతలను అత్యంత క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక మార్పుకు రాజకీయ రంగంలో కూడా తన వంతు కృషి చేశారు. వారి లేని లోటు జన విజ్ఞాన వేదిక్కు భర్తీ చేయలేనిదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మోహన్ , కే రామారావు పేర్కొన్నారు ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేసారు. వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## మహిళల భద్రత - మా బాధ్యతపై అవగాహన

పినపాక,ప్రభాతవార్త,మార్చి 16: మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. "మహిళల భద్రత - మా బాధ్యత"అనే నినాదంతో సోమవారం ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వరరావు,ఎస్ఐ సురేష్ ఆదేశాలతో స్థానిక యువకులు, సామాజిక కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు.మహిళలపై జరుగుతున్న వేధింపులు,దాడులు వంటి సంఘటనలను అరికట్టేందుకు సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మహిళలు భయపడకుండా తమ సమస్యలను వెల్లడించేందుకు ముందుకు రావాలని, అవసరమైనప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.సమాజంలో మహిళలకు భద్రత కల్పించడం అందరి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.







## కార్పెంటర్స్ అందరూ ఐక్యంగా ఉండాలి

**- అసోసియేషన్ అధ్యక్షులు రమణాచారి**

పినపాక,ప్రభాతవార్త,మార్చి 16: కార్పెంటర్స్ అందరూ ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు సహకరించుకోవాలని కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోయిలకుంట్ల రమణాచారి అన్నారు.మండల పరిధిలోని ఏడుళ్ల బయ్యారం గ్రామంలో సోమవారం కార్పెంటర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు.సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పెంటర్ల వృత్తి అభివృద్ధి, కార్పెంటర్లకు ఎదురవుతున్న సమస్యలు,ప్రభుత్వ సహాయం వంటి అంశాలపై చర్చించారు. కార్పెంటర్లకు ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అందించాలని సభ్యులు కోరారు. ఆధునిక పరికరాలు, శిక్షణ కార్యక్రమాలు అందించి వృత్తిని అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం బలోపేతానికి సభ్యులంతా ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు తంగెళ్లపల్లి సురేష్, సింహాద్రి వీరభద్రం,సభ్యులు పాల్గొన్నారు.



## సింగరేణి పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి

**- మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16:




సింగరేణి పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి పీకే ఓ సి డిప్ సైడ్ సింగరేణి కే కేటాయించాలి మణుగూరు మనుగడ కాపాడాలి మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పీకే ఓ సి కార్మికులు ఇన్ చార్జ్ మేనేజర్ వి అప్పారావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ నూట ఎనభై ఒక్క మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిలువలు ఉండి సంస్థకు ప్రతి ఏటా పదిహేను వందల కోట్ల రూపాయలు లాభాలు తెచ్చిపెట్టే గని మణుగూరు మనుగడ సింగరేణి పరిరక్షణకు పీకే ఓ సి డిప్ సైడ్ గని కేటాయింపు అనివార్యం అన్నారు. తెలంగాణకు వెన్నెముక సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.దీనికై ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణికి గని కేటాయింపులో అన్యాయం చేయవద్దన్నారు.తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలలో కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అ ఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, సిర్సేర్ల గట్టయ్య, షేక్ అబ్దుల్ రవూఫ్ (ఐ ఎన్ టి యు సి) ఎస్ కుమారస్వామి, రవి, (ఏఐటీయూసీ)వి వెంకటరత్నం, లక్ష్మణరావు (సి ఐ టి యు) షేక్ మస్తాన్, దరిసా రమేష్ (హెచ్ ఎం ఎస్), ఎస్ డీ నాసర్ పాష, అంగోత్ మంగీలాల్ (ఐఎఫ్టీ యూ ), కార్మిక నాయకులు సయ్యద్ నయమత్ హుస్సేన్,బుర్ర వెంకటేశ్వర్లు, జీవరత్నం, సేవా,వాసులు, కుమార్ స్వామి,ఆర్ఎం ప్రసాద్,శ్రీధర్, లక్ష్మీనారాయణ, నరేష్ పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు

**- సివిల్ సప్లయి డీటీ శివకుమార్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలో గ్యాస్ గోడౌన్ లో సివిల్ సప్లై డిటి శివకుమార్, హెచ్ పీ సీఎల్ సేల్స్ మేనేజర్ పవన్ కుమార్ లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గోడౌన్లో స్టాక్ రిజిస్టర్లను, ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కస్టమర్లకు సకాలంలో సిలిండర్లు అందుతున్నాయా లేదా అన్న వివరాలు తెలుసుకొని కస్టమర్లకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో గ్యాస్ సరఫరా చేయాలని తగు సూచనలు చేశారు. అదేవిధంగా సివిల్ సప్లై డీ టీ శివకుమార్ మణుగూరు పట్టణంలోని పలు గ్యాస్ కంపెనీలను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్ బుకింగ్ తో కస్టమర్లకు సకాలంలో సరఫరా అవుతుందా లేదా అన్న విషయాన్ని స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు తరలించకుండా జాగ్రత్తలు పాటించాలని గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే డీలరు, తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## యుద్ధం వద్దు - శాంతి ముద్దు

**- పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి**

**- మణుగూరులో సిపిఐ నిరసన ఆందోళన**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి16: యుద్ధం వెంటనే నిలిపివేయాలని,యుద్ధం వద్దు శాంతి ముద్దు, పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని, డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ జాతీయ ,రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మణుగూరు ప్రధాన రహదారి సిపిఐ కార్యాలయం ఎదుట ఎర్రజెండా చేత పట్టుకొని ప్రదర్శన నిర్వహించారు. ప్రధాన రహదారిపై బైఠాయించి గ్యాస్ ధరలు తగ్గించాలి, యుద్ధం వద్దు శాంతి ముద్దు అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని యుద్ధం మూలంగా అనేకమంది ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రాణ నష్టమే కాకుండా అన్ని రకాలుగా ఆర్థికంగా మానసికంగా ఇబ్బంది గురి చేస్తున్నారని దేశాల ఆధిపత్య పోరాటం కోసం అమెరికా సామ్రాజ్యవాదం ట్రంప్ చేస్తున్న కుటిల రాజకీయాలకు స్వస్తి పలకాలని, ఐక్యరాజ్యసమితి వెంటనే జోక్యం చేసుకోవాలని దేశాల మధ్య సమన్వయం కొరవడి ఆధిపత్య పోరాటం జరుగుతుందని దీనివలన భవిష్యత్ తరాలకు ఇబ్బందులు తప్పవన్నారు. ఇప్పటికే యుద్ధం మూలంగా దేశంలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యంగా గ్యాస్ నిల్వలు పూర్తిగా పడిపోయాయని ప్రధానంగా ఎల్పిజి గ్యాస్ దొరకక అనేక హాస్టల్స్, కళాశాలలో హోటల్స్ పూర్తిగా మూసివేసే పరిస్థితి వచ్చిందని, ఒక గ్యాస్ ధర విపరీతంగా పెరిగిపోయిందని, ఇండ్లలో మహిళలు గ్యాస్ దొరకదేమైనా భయంతో అనేక ఆందోళన చెందుతున్నారని, భవిష్యత్తులో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెట్రోల్ డీజిల్ కూడా పెరిగే ప్రమాదం ఉందని, వీటన్నింటికీ యుద్ధమే కారణమని ఇప్పటికైనా దేశ ప్రధాని నరేంద్ర మోడీ దీని పై జోక్యం చేసుకోవాలని, ఐక్యరాజ్యసమితి ద్వారా శాంతి చర్చలు జరిపి యుద్దాన్ని నిలిపివేసేలా చర్యలు చేపట్టాలని, అప్పుడే అందరికీ మంచి జరుగుతుందని ప్రపంచ శాంతి చేకూరుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఎడారి రమేష్, తోట రమేష్, మంగి వీరయ్య, వి నాయుడు, బోలగాని సమ్మక్క, కోడిమెళ్ళసుజాత, బాడిష సతీష్, అదెర్ల రాములు, బొజ్జ సదానందం, కొత్తపల్లి సీతారాములు, కన్నెబోయిన ప్రసాద్, నోముల రవి. ,గోపిశెట్టి శివయ్య, బోశెట్టి సంపత్, యాకూబ్, శ్రీకాకుళం వీరమల్లు, ఆర్టీసీ మురళి,రంజిత్, పైడయ్య,రవి శ్రీను, బాబురావు,వెంకన్న, నరసింహారావు, నరసయ్య బాబురావు, శీను లక్ష్మణ్, సుశీల, అదెర్ల రేణుక..యశోద,రమణ,దేశబోయిన నరేష్, దేశబోయిన సహదేవ్,నోముల రమేష్,పల్లపు వెంకటేశ్వర్లు ,నాగరాజు,దుర్గ, తదితరులు పాల్గొన్నారు.




## నర్సాపురంలో పెద్దమ్మ తల్లి కొలుపు ప్రారంభం

**- భక్తిని చాటుతున్న ఆదివాసీ నాయక పోడులు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 16: మండల పరిధి పడమట నర్సాపురం గ్రామంలో కొలుపుదీరి ఉన్న స్త్రీ శక్తి మహా స్వరూపిణి అయిన పెద్దమ్మ తల్లి కొలుపు కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. గ్రామ దేవతలను ఒకే చోట చేర్చి మేళతాళాలతో సాంప్రదాయ రీతిన పూజలు చేశారు. శతాబ్దాలకాలం నుంచి తరతరాలుగా ఆదివాసీ గిరిజన నాయక పోడులు ఆచరిస్తూ, కొనసాగిస్తున్న సాంప్రదాయాన్ని గిరిజన పూజారులు కొలుపు కార్యక్రమాన్ని కొనసాగిస్తుంటారు. తొమ్మిది రోజుల పాటు జరిగే కార్యక్రమంలో గ్రామ దేవతలు పెద్దమ్మ తల్లి, రాజు గొడుగులు, పోతురాజు, వీర ఖడ్గం, గణబాలలు, దేవరబాలలను భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. కొలుపులో ప్రధానంగా పుట్ట బంగారం, బొడ్రాళ్ళు, కొలబియ్యం, సరువుల ఊరేగింపు, పట్నాలు, కళ్యాణం, కొండలు తొక్కుట (అగ్నిపునీతం) ప్రధాన ఘట్టాలుగా నిర్వహిస్తారు. ఇలాంటి దైవ కార్యక్రమం నిర్వహణతో పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉంటుందని ఆదివాసీల ప్రగాఢ విశ్వాసం. కొలుపు పూజా కార్యక్రమాల సందర్భంగా 21, 22 తేదీల్లో వనం నుండి సరువులు (మూడు సంద్ర చెట్లు) ను దేవతలకు ప్రతిరూపాలుగా భావించి గ్రామస్తులంతా కలసి ఊరేగింపుగా నగురు (దేవతను కూర్చోబెట్టి కొలిచే స్థలం) వద్దకు తీసుకొచ్చి పూజా కార్యక్రమాలను ఘనంగా ముగిస్తారు.



## ముస్లిం సోదరులకు కాంగ్రెస్ నేతలు ఇఫ్తార్ విందు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 16:** మండల కేంద్రమైన జూలూరుపాడు గ్రామంలోని జామా మసీద్ నందు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు నాయకులు సోమవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు అత్యంత నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేపట్టి, అత్యంత భక్తి శ్రద్ధలతో సమాజమంతా ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని అల్లాను వేడుకుంటూ ప్రార్థనలు చేస్తారని అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనల ప్రకారం జ్ఞానార్జన, న్యాయమైన ప్రవర్తన, పొరుగువారి పట్ల ప్రేమ మరియు నిరుపేదలకు సహాయం చేయడం ఇస్లామిక్ జీవన విధానంలో కీలక అంశాలని, ఈ బోధనలు శాంతిని, మానవతా విలువలను పెంపొందిస్తాయని, మహనీయుని బోధనలను అందరూ ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు, నర్సనేని పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

# వెబ్రిడ్జితో సింగరేణికి వందలాది టన్నుల బొగ్గు నష్టం

**- కేఓసి పిఓ అలసత్వమే కారణమా..?**

**- నష్టపోయిన బొగ్గు రికవరీ చేయరా..!**

**టేకులపల్లి మార్చి 16 ప్రభాతవార్త :** కోయగూడెం ఓసి పిఓ అలసత్వం సింగరేణికి కోట్లాది రూపాయల నష్టాన్ని తెచ్చిపెట్టింది. వే బ్రిడ్జిలో తలెత్తిన లోపాన్ని సకాలంలో గుర్తించకపోవడంతో సింగరేణి యాజమాన్యం భారీ మూల్యం చెల్లించుకుంది. పత్రికల్లో వరుస కథనాలు వస్తే కానీ కె ఓ సి పి ఓ మేనేజర్ తమ అలసత్వాన్ని వీడలేదు. ఉరుకులు పరుగులు పెడ్తూ రెండు వే బ్రిడ్జిల్లో ఒక వేబ్రిడ్జి లోపం ఉన్నట్లు గుర్తించి గుట్టుచప్పుడు కాకుండా వెబ్రిడ్జి మరమ్మత్తులు చేయిస్తున్నారు. వరుస కథనాలు ఎన్ని వచ్చిన తమకు అయ్యేది ఏమీ లేదంటూ బీరాలు పలుకుతున్నారు. ప్రజల కట్టే పన్నులతో జీతాలు పొందుతున్న సింగరేణి కె ఓ సి అధికారులు తమ బాధ్యతలను విస్మరించి విధుల్లో అలసత్వం వహిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. వందలాది టన్నులు బొగ్గు నష్టం..ఇల్లందు ఏరియాలో కోయగూడెం ఓసి ద్వారానే బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. అసలే బొగ్గు ఉత్పత్తిలో ఇల్లందు ఏరియా వెనకంజలో ఉంది. ఈ క్రమంలో కేవైసీ యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి రవాణా లో అప్రమత్తంగా ఉండాలి. అని కార్మికులు ఎంతో శ్రమ కోర్చి తీసిన బొగ్గును రవాణా చేసే విషయంలో కీలకమైన వే బ్రిడ్జిని పర్యవేక్షి ంచడంలో కేఓసి పిఓ , మేనేజర్ ఘోరంగా విఫలమయ్యారు. ఈ కారణంగానే కోయగూడెం ఓసి ద్వారా రవాణా చేసిన బొగ్గులో వేలాది టన్నులు వివిధ పరిశ్రమలకు వే బ్రిడ్జి ఫెయిల్యూర్ రూపంలో కోల్పోయింది.

**- రికవరీ చేస్తారా..?**

కోయగూడెం ఓసి నుంచి రవాణా అయిన బొగ్గులో వేబ్రిడ్జి తలెత్తిన సాంకేతిక సమస్యను అధికారులు గుర్తించకపోవడంతో వేలాది టన్నుల బొగ్గు ను యాజమాన్యం నష్టపోవాల్సి వచ్చింది. కోయగూడెం ప్రాజెక్టు అధికారి పర్యవేక్షణ లోపం వలన కోట్ల రూపాయలు సింగరేణికి నష్టం




వాటిల్లింది. నష్టపోయిన సొమ్మును సింగరేణి యాజమాన్యం రికవరీ చేస్తుందా..? లేదా ..? అనే ప్రశ్నలు ఉత్పనమవుతున్నాయి.

**- వివాదాస్పదంగా ప్రాజెక్టు అధికారి శైలి..**

కోయగూడెం ప్రాజెక్టు అధికారి వ్యవహార శైలి వివాదాస్పదమైంది. నిర్వాసిత ప్రజలు, కార్యాలయ సిబ్బంది పట్ల ఆయన ప్రదర్శిస్తున్న వైఖరి చర్చనీయాంశంగా మారింది. 2001లో గని ఆవిర్భావం నుంచి ఎంతోమంది ప్రాజెక్టు అధికారులు ఇక్కడ విధులు నిర్వర్తించారు. అందరికన్నా భిన్నంగా ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ప్రాజెక్టు అధికారి వ్యవహార శైలి ఉండడంతో పాటుగా, సంస్థ ప్రయోజనాల సైతం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరు పై సింగరేణి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల డిమాండ్ చేస్తున్నాయి.



సాంకేతిక లోపం తలెత్తిన వెబ్రిడ్జి (ఫైల్ ఫోటో)




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి


## ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ఎన్నికలు



**ఇల్లందు, మార్చి 16, ప్రభాతవార్త:** 2026-27 సంవత్సరానికి గాను ఇల్లెందు బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 26న జరగనున్నట్లు సహాయ ఎన్నికల అధికారి దంతాల ఆనంద్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ఇల్లందు బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అధ్యక్ష పోటీకి కీర్తి కార్తీక్, భూక్య రవికుమార్ నాయక్ లు పోటీ పడుతున్నట్లు తెలిపారు. మిగతా కార్యవర్గ పదవులు ఏకగ్రీవం అయ్యాయని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్లో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్క అడ్వకేట్ ఈనెల 26న జరగనున్న ఇల్లందు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## ప్రజా సమస్యలపై ఎమ్మార్వోకు బీజేపీ నాయకులు వినతి పత్రం

**టేకులపల్లి మార్చి 16 ప్రభాతవార్త :** అమలు కాని హామీలు ఇచ్చి రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ సమస్యలను పక్క దాటిన పట్టించి రాజకీయం మాత్రమే చేస్తుందంటూ దీనిని తీవ్రంగా తప్పుపడుతూ బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం టేకులపల్లి ఎమ్మార్వో వీరభద్రంకు టేకులపల్లి మండల అధ్యక్షులు శంభు నాయక ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా అధికారం వచ్చి నేటికి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ప్రజా సమస్యలు జాబ్ కాలండర్ వితంతువుల పెన్షన్ రైతుబంధు రుణమాఫీ రెవిన్యూ భూములకు పట్టాలు మిగిలిన అటవీ భూములకు పోడు పట్టాలు తదితర సమస్యలు



గాలికి వదిలేసి కాలయాపన చేస్తుందంటూ మండిపడ్డారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ధరావత్ బాలాజీ, వి హాతీరామ్, సురేష్ నాయక్, ధరావత్ బాల, జమాల్, అప్పారావు, రామదాసు, తదితరులు పాల్గొన్నారు

## హామీలు వెంటనే అమలు చేయాలి..

- ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- తహసిల్దార్‌కు బీజేపీ మండల నాయకుల వినతి పత్రం

**ఇల్లందు, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించడం, నిరుద్యోగ భృతి కల్పించడం, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు పెంపు, కళ్యాణ లక్ష్మి ్మ, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా వంటి హామీల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు.మండలంలో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా సకాలంలో అందకపోవడంతో రైతులు అప్పులపైనే ఆధారపడాల్సి న పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. అలాగే ఆసరా పెన్షన్లు కూడా అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన వారికి వెంటనే ఇళ్లు మంజూరు చేయాలని, భూభారతి రెవెన్యూ సదస్సు ల్లో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. గ్రామాల్లోపారిశుద్ధం, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల సమస్యలు కొనసాగుతున్నాయని పేర్కొంటూ వాటిపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నివాస, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల జారీలో జరుగుతున్న జాప్యాన్ని తొలగించి అర్హులైన వారికి సకాలంలో సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్, నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపి, యువమోర్చా జిల్లా నాయకుడు సేనాపతి మురళీకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు శివకుమార్ ఖండేల్‌వాల్, రజత్ కోరి, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు పెద్దబోయిన సునీత, లింగంపల్లి గురుప్రసాద్, సూరజ్ మౌర్య, మోకాళ్ల శిరీష, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.





## త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**- సేవా కార్యక్రమాలు నిర్వహించిన వాసవి క్లబ్**

**ఇల్లందు, మార్చి 16, ప్రభాతవార్త:**







అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఇల్లందులో వాసవి క్లబ్, వనిత క్రౌన్ ఆధ్వర్యంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వృద్ధులు, బాలింతలు, చిన్నారులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.అనంతరం మెయిన్ రోడ్డులోని కటకం సెలక్షన్స్ వద్ద చలివేంద్రాన్ని డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్ ప్రారంభించారు. అనంతరం జాయింట్ సెక్రటరీ జొన్నల ఉపేంద్రనాద్ గుప్తా, జోన్ చైర్మన్ బోనగిరి రవికిరణ్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్, వనిత క్రౌన్ అధ్యక్షులు కటకం సత్యేంద్ర కుమార్, కటకం అలేఖ్య మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను ఆచరించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధనలో ఆయన త్యాగం చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్లు

**టేకులపల్లి మార్చి 16 ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ రేషన్ డీలర్ల అసోసియేషన్ భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఊకే శేఖర్ రావు ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో డీలర్లు ఈశ్వరమ్మ, పద్మ, భాగ్యలక్ష్మి ్మ, సరోజిని, సరోజ, బి లక్ష్మణ్, కె ముత్తయ్య, ఏ రామన్న, ఎల్ దేవ్ సింగ్, ఏ రాఘవులు, బి సందీప్, బి బాలు, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 16 (ప్రభాతవార్త)**

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పేటలో వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘంల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.




సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ హాజరు కాగా స్థానిక భద్రాచలం రోడ్‌లో గల పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బాటచారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షులు సమయమంతుల మోహన గంగ ధర్, ఉప్పల పవన్, జల్లిపల్లి దేవరాజ్, కుమార్‌రాజ, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు శీమకుర్తి శ్రీనివాసరావు, కొణిజర్ల ఉమామహేశ్వరరావు, జల్లిపల్లి లోకేనాద్, ముత్తా సుమాకర్, శీమకుర్తి వెంకటేశ్వరావు, సంకా ప్రసాద్, తోకల హరీష్, తాత శ్రీను, కంచర్ల భాస్కరరావు, కుంచం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి నర్సింహస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట, మార్చి 16 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని గొర్రెగుట్ట గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మి



నర్సింహస్వామిని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు సోమవారం దర్శించుకున్నారు. ఆలయ 11వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ క్రమంలో ఆలయ కమిటీ మెచ్చాను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పైడి లక్ష్మణ్‌రావు, సత్యనారాయణ, క ష్టారావు, యలమంచి రమణ, తాటి ప్రదీప్, చంద్ర, మండవ సత్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో హెల్త్ క్యాంప్

**అశ్వారావుపేట రూరల్, మార్చి 16 (ప్రభాతవార్త)**

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ అధ్యక్షతన మున్సిపల్ కార్మికులకు స్థానిక ప్రభుత్వ వైద్యశాల బ ందంచేత వైద్య పరీక్షలు జరిపి పలు ఆరోగ్య సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రామదాసు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని ముఖ్యంగా అబా కార్డులను నమోదు చేసుకున్న కార్మికులకు అనారోగ్యానికి గురైతే ప్రభుత్వం గుర్తించి 340 వైద్యశాలల్లో చికిత్స పొందవచ్చని అన్నారు. అబా కార్డును వినియోగించుకొని కార్మికులు, వారి కుటుంబాలు ఎప్పుడూ ఆరోగ్యకరంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**అశ్వారావుపేట రూరల్, మార్చి 16 (ప్రభాతవార్త)**

రాష్ట్ర బడ్జెట్లో ఐసిడిఎస్ కు సరిపడా నిధులు కేటాయించి వేతనాలు పెంచాలని కోరుతూ సోమవారం స్థానిక ఐ సి డి ఎస్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ కిరణ్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా రాధా మాట్లాడుతూ ఎన్నికల హామీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు రూ.18 వేల వేతనం పెంచుతామని చట్టబద్ధ సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి హామీల అమలు చేయటం కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిందని అన్నారు. సమ్మె కాలపు వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ మినీ టీచర్స్ ఏరియర్స్ పిఆర్సి ఏరియాస్ తదితర డబ్బులు ఏళ్ళతరబడి పెండింగ్ లో ఉండటం వల్ల అంగన్వాడి ఉద్యోగులు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మే నెల అంతా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇద్దరికీ ఒకేసారి సెలవు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ మండల నాయకులు కృష్ణవేణి, రాజేశ్వరి, లక్ష్మి, విజయ, ముత్తమ్మ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు కనీస మద్దతు ధర అమలు చేయాలి

### అఖిల భారత ఐక్యత సంఘం ఆధ్వర్యంలో వినతి

**దమ్మపేట, మార్చి 16 (ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి వెంటనే రైతు భరోసా ఇవ్వాలని, పోడు సాగుదారులపై అధికారుల దాడులను నిలిపివేయాలని, పంటలకు కనీస మద్దతు ధరల అమలుచేయాలనీ తదితర డిమాండ్స్ తో అఖిల భారత ఐక్యత సంఘం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో దమ్మపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి పందూరి వీరబాబు, సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ సభ్యులు ఊకె అప్పారావు, కాక వెంకటేష్‌లు మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ రైతాంగం బ్రతుకులు రోజురోజుకూ కష్టతరంగా మారు తున్నాయన్నారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు సకాలంలో స్పందించడంలో విఫలమవుతున్నాయని దీనివల్ల రైతులు మరింత ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నారని వాపోయారు. రైతాంగానికి రైతు భరోసా పెంచి ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి అవసరమైన సమయంలో రైతు భరోసా అందక పంటల పెట్టుబడులకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కావున ఇప్పటికైనా రైతు భరోసా (రైతు బంధు) విడుదల చేయలని డిమాండ్ చేశారు. పోడు సాగుదారులందరికి పట్టాలు ఇస్తామని చెప్పి ఈనాటి వరకు కూడా పట్టాలు ఇవ్వకపోగా సాగుదారులపై అటవీ అధికారుల చేత దాడులు చేయిస్తూ వారిపై కేసులు పెడుతూ జైలుకు పంపడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తామ రాముడు, కుంజ కాంతారావు, తెల్లం నాగేష్, రుక్కోల అనిల్ కుమార్ పాల్గొన్నారు.







## ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా తిరుపతిరావు

**దమ్మపేట రూరల్ మార్చి 16 (ప్రభాతవార్త)**

దమ్మపేట ఎస్సి సెల్ అధ్యక్షులుగాతనగల తిరుపతిరావు ఎన్నికయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షులు రవికుమార్



నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మట్లాడుతు నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన రవికుమార్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. అలానే నాపై నమ్మకంతో ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించినందుకుముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ రామసహాయం రఘు రామ రెడ్డి డీ.సీ.సీ జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న , అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణలకు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బూసి పాండురంగా, ములకలపల్లి ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి రవి, అశ్వారావుపేట మండల ఎస్సి సెల్ అధ్యక్షులు తగరం రాజేష్, అన్నపురెడ్డి పల్లి ఎస్సి సెల్ మండల అధ్యక్షులు యాదాల వెంకన్న చంద్రుగొండ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు చాపలమడుగు రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కంపెనీలు చేస్తున్న కుట్రలను తిప్పి కొడదాం

### ఆలపాటి రామచంద్ర ప్రసాద్

**దమ్మపేట రూరల్ మార్చి 16 (ప్రభాతవార్త)**

ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయంలో ప్రైవేట్ కంపెనీలు చేస్తున్న కుట్రలను న్యాయపరంగా తిప్పికొడతామని ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ అన్నారు. మండలంలోని అల్లిపల్లి గ్రామంలో జరిగిన పత్రిక సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో అశ్వారావుపేట పెదవేగి కర్మాగారాల నూనె దిగుబడి ని సరాసరి చేసి గెలల కు ధర నిర్ణయం చేసేవారు అన్నారు. రాష్ట్రం విడిపోయిన అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో అప్పారావుపేటలో అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో కొత్త ఫ్యాక్టరీని నిర్మించుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండిన ఆయిల్ పామ్ గెలలను అశ్వారావుపేట కర్మాగారం నిలిపివేస్తే అప్పారావుపేటలో అప్పారావుపేట కర్మాగారం ఆపితే అశ్వారావుపేటలో గానుగ ఆడటం జరుగుతుందన్నారు. రెండు కర్మాగారాల్లో అత్యధిక నూనె దిగుబడి సాధించిన కర్మాగారాన్ని ఆధారంగా చేసుకుని రైతులకు గెలల ధర నిర్ణయించాలని ఆయిల్ ఫామ్ రైతు సంఘం తరపున తాము చేసిన పోరాటం ఫలించింది అన్నారు. గడిచిన ఐదేళ్ల కాలంగా అత్యధిక దిగుబడి సాధించిన అప్పారావుపేట ఆయిల్ ఫామ్ కర్మాగారాన్ని దిగబడి ఆధారంగానే రైతులకు గెలల ధర ఆయిల్ ఫెడ్ చెల్లిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు ఒక్క కర్మాగారం పూర్తి చేయని ఏడు ప్రైవేట్ కంపెనీలు కలిసి అశ్వారావుపేట అప్పారావుపేట కర్మాగారాల ఆయిల్ రికవరీని సరాసరి చేసి గెలలధర ఇవ్వాలని కొద్ది రోజుల క్రితం హైకోర్టును ఆశ్రయించిందన్నారు. ప్రైవేట్ కర్మాగారాల అద్దుకొని, రైతులకు అత్యుత్తమ దిగుబడి ఆధారంగానే గెలల ధర దక్కేందుకు ఆయిల్ ఫామ్ రైతు సంఘం తరపున సుప్రీంకోర్టు, హై కోర్ట్ కు చెందిన ఇద్దరు న్యాయవాదులతో తాము ఈ నెల 26న హైకోర్టులో వాదనలు వినిపించనున్నామన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు పైడి వెంకటేశ్వరరావు,కె. వి సత్యనారాయణ,కొయ్యల అచ్యుతరావు, దొడ్డ ప్రసాద్, ఎర్ర వసంతం, మన్యం అప్పారావు, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ ఉన్నారు.



# విజయ"లో క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ సక్సెస్..

**కొణిజర్ల మార్చి 16ప్రభాత వార్త :**

మండల పరిధిలోవిజయ ఇంజినీరింగ్ కాలేజీలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్ ), ఇంజినీరింగ్ కాలేజ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా. ఆయేషా తరన్నుమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు "క్లౌడ్ కంప్యూటింగ్ ప్రాముఖ్యత" అనే అంశంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు.



శిక్షణలో క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా లభించే శక్తివంతమైన కంప్యూటింగ్ వనరులు, ప్రోగ్రామింగ్, సిమ్యులేషన్లు, డేటా ప్రాసెసింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, క్లౌడ్ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా అప్లికేషన్‌ల అభివృద్ధి, ప్రయోగాలు నిర్వహించడం, వాస్తవ ప్రపంచ ఇంజినీరింగ్ ప్రాజెక్టులపై పని చేయడం వంటి ప్రాక్టికల్ అనుభవాన్ని విద్యార్థులు పొందేలా వివరించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో ఉన్న స్కేలబిలిటీ, ఫ్లెక్సిబిలిటీ వల్ల చిన్న అకడమిక్ ప్రాజెక్టుల నుంచి పెద్ద పరిశోధనల వరకు అవసరాన్ని బట్టి కంప్యూటింగ్ వనరులను పెంచడం లేదా తగ్గించడం సాధ్యమవుతుందని ట్రైనర్ వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హేమంత్ కృష్ణ శీలంశెట్టి టాస్క్ ట్రైనర్‌గా వ్యవహరించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. వి. చిన్నయ్య మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై ఇంజినీరింగ్ విద్యార్థులు అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు, ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా, డాక్టర్ పి. హరి ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి విశ్వబ్రాహ్మణ సంఘం చేయూత

**తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామానికి చెందిన సత్తెనపల్లి



నరసయ్య గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు అతనికి తల్లాడ, వైరా, తిరువూరు విశ్వబ్రాహ్మణ సంఘం కమిటి సభ్యులు తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు రుద్రాక్ష నరసింహాచారి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి చేయూతగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.16116లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లి శ్రీనివాసరావు, బండారు భాస్కరాచారి, కొక్కొండ వీరభద్రాచారి, కొక్కొడ సత్యం, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయితీ అభివృద్ధికి రేణుకా చౌదరి హామీ

## రేణుకా కు స్వాగతం పలికిన గుర్రం

**తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త**

రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి తల్లాడ మండలం పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం వచ్చిన ఆమెకు సూర్యపేటలో స్వాగతం పలికి, ర్యాలీగా తరలివచ్చారు. రేణుకాచౌదరికి ముఖ్య అనుచరుడిగా ఉన్న గుర్రం శ్రీనివాసరావు పినపాక పంచాయితీలో పలు సమస్యలను పరిష్కరించి తన కోటా క్రింద నిధులు మంజూరు చేయాలని కోరారు. పినపాకతో పాటు కొత్త వెంకటగిరి పంచాయితీకి కూడా నిధులు మంజూరు చేయాలని రేణుకా చౌదరికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తున్నారని రాజ్యసభ ఎంపి కోటా నుండి తమకు నిధులు మంజూరు చేయాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలు విడుదల చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, వైరా మాజీ మార్కెట్ కమిటి చైర్మన్‌లు మానుకొండ రాధాకిషోర్, దీవెల కృష్ణయ్య, కొత్త వెంకటగిరి సర్పంచ్ దీవెల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# ఆశ వర్కర్ల పెండింగ్ బకాయిలను చెల్లించాలి

**తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త**

ఆశ వర్కర్ల పెండింగ్ బకాయిలను చెల్లించాలని సోమవారం తల్లాడ మండల ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటి సభ్యులు ప్రజల ఆరోగ్య సమస్యలు



పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశావర్కర్ల సమస్యలను వారిని పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, సెలవు రోజులలో వేతనంతో కూడిన పనులను కేటాయించాలని డిమాండ్ చేశారు. సరైన న్యాయం జరగని పక్షంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పిలుపునిచ్చి అసెంబ్లిని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. వైద్యాధికారికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు టి. రాణి, జి. దేవకరుణ, పి. నాగమణి, జే. శాంతమ్మ, బి. శ్యామల, పి. సరిత తదితరులు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్ లో విద్యార్థినులకు బ్యాగులు పంపిణీ చేసిన కౌన్సిలర్ ముళ్లపాటి విజయలక్ష్మి

**వైరా టౌన్ మార్చి 16 ప్రభాతవార్త**

వైరా లోని 13వ వార్డు పరిధిలోని ళీది బాలికలహాస్టల్లోవిద్యార్థినిలకు బ్యాగులు కౌన్సిలర్ ముళ్లపాటి విజయలక్ష్మి పంపిణీ చేశారు. 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయ లక్ష్మీ దృష్టికి హాస్టల్ వార్డెన్ హాస్టల్లో నెలకొన్న సమస్యల గురించి ముఖ్యంగా కొన్ని గదులు శిథిలావస్థకు చేరి వర్షాకాలంలో ఇబ్బందిగా ఉందని, మౌలిక వసతులు కూడా సరిగా లేవనితెలియజేయగానిఖచ్చితంగా ఈ సమస్యలను వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకుని వెళ్లిళీది హాస్టల్ లో మౌలిక వసతులు కల్పనకు ఖచ్చితంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారుఅనంతరం హాస్టల్ వార్డెన్ గారు మరియు సిబ్బంది మొదటిసారి తమ హాస్టల్ కు విచ్చేసిన సందర్భంగా ముళ్లపాటివిజయ లక్ష్మిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు బాడిశ.రవి రాయి హుస్సేన్, ఇలప్రోలు ప్రశాంత్, రాచకొండ సాయి, తోట సైదులు, బొడ్డుపల్లి కృష్ణశాస్త్రి, హాస్టల్ వార్డెన్ హాస్టల్ సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు






# బాణాల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**వైరా రూరల్ మార్చి 16 ప్రభాతవార్త**

వైరా మండలం గొల్లపూడి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ లోకసభ పక్ష నేత మాజీ ఖమ్మంఎంపీ నామా నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో



గొల్లపూడి మసీదు నందు గొల్లపూడి లోని ముస్లిం సోదర సోదరీమణుల కుటుంబ సభ్యుల అందరికీ ఇఫ్తార్ విందు అందించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్ట కృష్ణార్జున రావు వైరా పట్టణ నాయకులు శ్రీను ఖమ్మం జిల్లా పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యులు షేక్ లాల్ మొహమ్మద్ గొల్లపూడి మసీద్ సదరు షేక్ సైదా షేక్ లతీఫ్ బత్తినిలక్ష్మయ్య వేసం శ్రీనివాసరావు బిజెపి మండల అధ్యక్షులు దోసపాటి కళ్యాణ్ తెలుగు యువత మండల అధ్యక్షుడు పత్తిపాటి సూరి గాలిబు నరసింహారావు మద్దిరాల నరసింహారావు గాలేవు నాగరాజు షేక్ కరీముల్లా కర్నాటి శరత్ వీసం వెంకటేశ్వర్లు రాయల రామకృష్ణ వేషం సుబ్బారావు కొత్తపల్లి కృష్ణ కుంటముక్కల జానకి వరి కోటి ఏసోబు బంక ఆంధ్రయ వేల్పుల దానేలు చేపలమడుగు బెన్ని వీసం మురారి వీసం సత్యనారాయణ షేక్ నాగుల్ తదితరులు ముస్లిం సోదరి సోదరీమణులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రత తో సంపూర్ణ ఆరోగ్యం

### పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమం

### పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలత

**కారేపల్లి మార్చి 16 ప్రభాతవార్త**

పరిసరాలు ఎంత పరిశుభ్రతగా ఉంటే మనకు సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని జిల్లా దిశ కమిటీ సభ్యురాలు పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలత బాలాజీ అన్నారు. సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గలమోకాళ్ళగుంపు లో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక లో భాగంగా పంచాయతీ సర్పంచ్ హేమలత ఆధ్వర్యంలో పాఠశాల చుట్టూ గ్రామపంచాయతీ సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేసి పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు నేర్చుకునే విద్య భవిష్యత్తులో ఇంటి పునాది లా మారుతుందని ఉపాధ్యాయులు బోధించే పద్ధతిలోనే ఆధారపడి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సంఖ్య తగ్గకుండా తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపియాలన్నారు. నేడు పాఠశాలల్లో ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని ఆలోచించకుండా మెరుగైన పద్ధతుల్లో బోధించి ఉత్తమ ఫలితాల సాధనకై కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్, సహ ఉపాధ్యాయులు బానోత్ మంగీలాల్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# బొగ్గు రవాణా లక్ష్యాలను సాధించాలి...

## - సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు...

**సత్తుపల్లి మార్చి 16 ప్రభాతవార్త:**

ఈ ఏడాది నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా సాధించాలని సింగరేణి ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు, సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సత్తుపల్లి ఏరియా పరిధిలోని జేవిఆర్ సిహెచ్ పి లోని కోల్ రిసీవింగ్ కంప్లెక్స్ (సి ర్ సి), మొబైల్ క్రషర్ యూనిట్, 24, 000 టన్నుల స్టోరేజ్ బంకర్, సైలో వాగన్ లోడింగ్ సిస్టంను డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జిఎం చింతల శ్రీనివాసులుసందర్శించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరానికి నిర్దేశించిన రవాణా లక్ష్యాలను ఎటువంటి ఆటంకాలను లేకుండ సాదించాలి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం బొల్లం శ్రీనివాస్ , జేవిఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్వీఆర్ ప్రహ్లోద్



, కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ , కె . సోమశేఖర్ రావు, ఏరియా ఇంజనీర్, జె వి ఆర్, ఎస్ ఓ ఎం శ్రీ బి రాజేశ్వరరావు ,జి . కళ్యాణ్ రామ్, ఇతర సిహెచ్ పి అధికారులు పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారిణికి సత్కారం..

**సత్తుపల్లి మార్చి 16 ప్రభాతవార్త:**

ఒరిస్సా లోని భువనేశ్వర్ లో ఇటీవల జరిగిన జాతీయస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలలో జాతీయ స్థాయిలో అండర్ 17 విభాగంలో 4వ స్థానం సాధించిన కొలపనేని గగన శ్రీ . సత్తుపల్లి పట్టణంలోనిసోమవారం తాను 10వ తరగతి పూర్తి చేసుకున్న విశ్వశాంతి విద్యాలయానికి రావటం జరిగింది. బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలలో రాష్ట్ర, జాతీయ స్థాయి బహుమతులు సాధించిన గగన శ్రీగత సంవత్సరంవిశ్వశాంతి లో 10వ తరగతి పూర్తి చేసింది. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావువిద్యార్థులు కలసి ఈ సందర్బంగా గగనశ్రీకి సత్కారం చేశారు. గగనశ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అండర్ 17 విభాగంలో సింగిల్స్ మిక్స్డ్ డబుల్స్ విభాగంలో 2 గోల్డ్ మెడల్స్ సాధించడం ద్వారాఒరిస్సాలో జరిగిన జాతీయ స్థాయి పోటీకి అర్హత సాధించి ఆల్ ఇండియా లెవెల్ లో 4వ స్థానం సాధించడం జరిగిందన్నారు. అంతర్జాతీయ స్థాయి లో రాణించాలనే లక్ష యంతో నిత్య సాధన చేస్తున్నట్లు గగన స్రీ తెలిపారు. అభినందన కార్యక్రమంలో గగన్ శ్రీ తండ్రి అనిల్కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన డాక్టర్ మట్ట...

**సత్తుపల్లి మార్చి 16 ప్రభాతవార్త:**



సత్తుపల్లి పట్టణంలోని అయ్యగారి పేట3 వార్డు లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు నిర్మించుకోగ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాషా, బొంతు సుమలత వేణు పాల్గొని సోమవారం ప్రారంభించారు. అదే వార్డుకి చెందిన సత్తుపల్లి మాజీ సొసైటీ ఛైర్మన్ చల్లగుళ్ళ కృష్ణయ్య ఇటీవల కంటి ఆపరేషన్ జరగగా వారి నివాసంలోవారినిపరామర్శించారు. అదే వార్డులోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు వారు సూచించారు. వంట గదిలో పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు. మెనూప్రకారం భోజనం అందించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ ఛైర్మన్ మహమ్మద్ రెహానా బేగం కమల్ పాషా, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బొంతు సుమలత, సత్తుపల్లి ఏఎంసి ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, విరివాడ అపర్ణనాగభూషణం,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన ఏఎంసీ ఛైర్మన్లు...

**సత్తుపల్లి మార్చి 16 ప్రభాతవార్త :**

వ్యవసాయ యంత్రీకరణ 2025 పథకం ద్వారా రైతులకు మంజూరైన వ్యవసాయ పనిముట్లను సత్తుపల్లి నియోజకవర్గం లోని ఐదు మండలాలకు చెందిన రైతులకు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సత్తుపల్లి, కల్లూరు, ఏఎంసి ఛైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, అందిస్తున్న వ్యవసాయ పనిముట్లుఈ పథకం ద్వారా రైతులు ఆర్థిక లబ్ధి పొందుతూ, కూలీల కొరతఅధికమించవలసిందిగా కోరారు. ఈ పథకం ద్వారాసత్తుపల్లి, ఏంసూర్రు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, మండలాలకు చెందిన రైతులకు తైవాన్ పంపులు, రోటోవేటర్, బ్రష్ కట్టర్, పవర్ పీడర్స్, స్ర్త బేలర్స్ , తదితర వ్యవసాయ పనిముట్లు మంజూరు కాగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా



దయానంద్ విజయ్ కుమార్, మున్సిపల్ ఛైర్పర్సన్ ,వైస్ ఛైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు,ఏ డి ఏ శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి, పెనుబల్లి, యంసూరు, వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు, ప్రసాదరాజు, రామ్మోహన్రావు, తదితర అధికారులు ఆనాధికారులు నియోజకవర్గంలోని రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

# చెన్నూరులో విజయవంతమైన ఉచిత మెగా శిబిరం

**కల్లూరు, మార్చి 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెన్నూరు గ్రామం ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు విజయవంతమైనది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదర్శంగా మేరకు మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోరిక మేరకు సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ల సహాయ సహకారంతో చెన్నూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన సంఘం నాయకులు యూత్ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, గ్రామ ఉప సర్పంచ్ నలజాల కిషోర్, వైద్యులు రోగుల నడుమ రిబ్బన్ కట్ చేసి ఈ హెల్త్ క్యాంపు ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ దావఖాన వైద్యురాలు మీడియాతో మాట్లాడుతూ ఈ మెగా హెల్త్ క్యాంపుకు చుట్టుప్రక్కల గ్రామాల వారు దాదాపుగా 187 మంది రోగులు హాజరైనట్లు అంతే కాకుండా వీరిలో 54 మంది రోగులకు రక్త పరీక్ష సేకరణను జరిపారని, మిగిలిన వారికి కేవలం మందులు పంపిణీ చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, గ్రామ ఉపసర్పంచ్ నల్లజాల కిషోర్, వార్డు సభ్యులు బర్రె సర్వేశ్వరరావు, నలజాల వెంకటకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి మోహన్ రావు, మాదల గోపాలరావు, వంశీ కృష్ణ నలజాల మంగపతి, కె.వి.ఆర్, (కొడవటి వెంకటేశ్వరరావు), శ్రీరామ్ యాదవ్, వల్లే బోయిన నాగరాజు, సంగెపు రామారావు, ప్రభుత్వ వైద్యులు ఆశా వర్కర్లు ప్రభుత్వ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాలకు “వేదిక ప్రాంగణం” వితరణ

**ములకలపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మంపేట ఎంపియుపిఎస్ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన వేదిక ప్రాంగణాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ వేదికను కీ.శే. తాండ్ర చంద్రమ్మ, తాండ్ర సుదర్శనరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుడు జలగం లీలా సంతోష్ కుమార్ సుమారు లక్ష రూపాయల వ్యయంతో నిర్మించి పాఠశాలకు వితరణగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ తుర్రం శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు హాజరై రిబ్బన్ కట్ చేసి వేదికను విద్యార్థులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల అవసరాన్ని గుర్తించి తమ పెద్దల జ్ఞాపకార్థం శాశ్వతంగా ఉపయోగపడే వేదికను నిర్మించి ఇవ్వడం అభినందనీయమని దాతను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శంకర్ మాట్లాడుతూ ఈ



వేదిక ప్రాంగణం పాఠశాల ప్రార్థనా సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపి, గుడ్ షెపర్డ్ సంస్థ సభ్యులు ఉదయ్, విద్యాసాగర్, ఉపాధ్యాయులు నిర్మల, సురేష్, ప్రశాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దురాక్రమణ దాడులను నిలిపివేయాలి

## – సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జాతీయ నాయకులు కెచ్చల రంగారెడ్డి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 16:** పశ్చిమ ఆసియా ప్రాంతంపై ఆధిపత్యం, చమురు నిక్షేపాలను కొల్లగొట్టేందుకు అగ్రరాజ్యం అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్పై జరుపుతున్న దురాక్రమణ దాడులను వెంటనే నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జాతీయ నాయకుడు కెచ్చల రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వాణిజ్యం, రాజకీయ ఆధిపత్యం కోసం ఇజ్రాయెల్తో కలిసి అగ్రరాజ్యం అమెరికా మారణహోమానికి తెగబడుతోందని ధ్వజమెత్తారు. ఇరాన్ అధ్యక్షుడు ఖమేదీని హత్య చేయడం, వెనిజులా అధ్యక్షుడు మదురోను అపహరించడం, గాజాను మరుభూమిగా మార్చడం వంటివి అమెరికా ఉన్మాదానికి పరాకాష్ట అన్నారు. మానవత్వం, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అమెరికా చేతులు రక్తంతో తడిసి ఉన్నాయని ఆరోపించారు. ప్రపంచ నరహంతకులుగా ముద్రపడిన దేశాలతో మోదీ ప్రభుత్వం చేతులు కలపడం దేశ పౌర సమాజానికి అవమానకరమని ఆయన అన్నారు. అలీన విధానాన్ని అనుసరించే భారత్ వంటి ప్రజాస్వామ్య దేశం ట్రంప్, నెతన్యాహు వంటి నేతలతో ఒప్పందాలు చేసుకోవడం అన్యాయమన్నారు. వెంటనే భారత్ తన దౌత్య, వాణిజ్య సంబంధాలను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ సంస్థలు జోక్యం చేసుకుని ఈ యుద్ధాన్ని తక్షణమే ఆపాలని కోరారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు

## ఆర్యవైశ్య సంఘం నేతలు వెల్లడి

*నేలకొండపల్లి, మార్చి 16 (ప్రభాతవార్త):*

తెలుగు భాష మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆత్మార్పణ చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు వెల్లడించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు125వ జయంతిని పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పీఎస్ఆర్ సెంటర్ నందు గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంకు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుదోసపాటి చంద్రశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘంపట్టణ అధ్యక్షులు రేగూరి హనుమంతరావు మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే ప్రజల కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగానికి గుర్తుగా నేడు ఆ మహనీయుని జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు కొత్త రమేష్, గెల్లా జగన్ మోహన్ రావు,నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ మద్దినేని మహేశ్వరరావు, వాసవి భవన్ అధ్యక్షులు మాటూరి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి దోసపాటి అచ్యుతరామయ్య, కోశాధికారి యర్రా నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు యందూరి బ్రహ్మం, బోనగిరి రామశేషయ్య, అప్పన ధనుంజయరావు, స్థానిక గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ లు రాయపూడి రోహిత్, లింగం యలమంద, పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలం

**బిజెపి పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ ధ్వజం**

*నేలకొండపల్లి, మార్చి 16 (ప్రభాతవార్త):*

ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలు చేయడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బిజెపి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ తీవ్రంగా ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక మండల డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావు, ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ నున్నా రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారం లోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని, మూడు దఫాలుగా రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని, మహిళలకు రూ.25 వందలు పెన్షన్ వెంటనే ఇవ్వాలని, కల్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలకు తోడుగా తులం బంగారాన్ని ఇవ్వాలని, చదువుకునే బాలికలకు స్కూటీలను ఇవ్వాలని, రైతు కూలీలకు రూ.12 వేలు సహాయం అందించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు షేక్. షరీఫుద్దీన్, మన్నె కృష్ణారావు,భవనాసి దుర్గారావు, మండల నాయకులు కొండా హర్షవర్ధన్, మల్లెబోయిన గోవిందరావు, జెల్ల సురేష్, మన్నే రాధాకృష్ణ, కట్టా అప్పారావు, పుట్టా సత్యనారాయణ, బానోతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటి మాట బే ఖాతర్ ..!!

**పంచాయతీ కార్యదర్శుల దాష్టీకం..**

**ఇష్టారాజ్యంగా విధుల నిర్వహణ**

**సుదూరప్రాంతాలనుంచి విధులకు హాజరు**

**మంత్రి పొంగులేటి మాట పెడచెవిన పెడుతున్న వైనం**

**రావడానికి, పోవడానికే ప్రాధాన్యత..**

**విధినిర్వహణపై కొరవడుతున్న చిత్తశుద్ది**

**ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకుకంకణం కట్టుకున్నట్లు గుసగుసలు**

**అభాసుపాలవుతున్న ప్రజాపాలనప్రగతి ప్రణాళిక**

**మామూలుగా వదిలేస్తున్న మండల అధికారులు**

*కూసుమంచి, మార్చి 16 (ప్రభాతవార్త) :*

ప్రతిగ్రామానికి ఓ ప్రభుత్వాధికారి ఉండాలని గతప్రభుత్వం ప్రతిగ్రామానికి ఓ కార్యదర్శిని నియమించింది. గ్రామంలోని పారిశుధ్యం, ఇంటిపన్నులు, మంచినీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ, ఇంకా ఎన్నోరకాల కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రతిపంచాయతీలో కార్యదర్శి బాధ్యత. అంతటి బాధ్యతాయుతమైన విధినిర్వహించాల్సిన పంచాయతీ కార్యదర్శులకు ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన నాడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రరెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కూసుమంచి మండలంలోని 41 గ్రామపంచాయతీలలో ఏ గ్రామానికి కేటాయించిన కార్యదర్శి అదే గ్రామంలో నివాసం ఉండాలనదే గ్రామ కార్యదర్శి ప్రధాన విధి. గ్రామంలో నివాసం ఉంటూ ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉండాల్సిన పంచాయతీ కార్యదర్శులు జిల్లాలోని సుదూర ప్రాంతాలనుంచి తమ ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతూ ప్రజాపాలన, సంక్షేమం, పారిశుధ్యం, మొత్తంగా విధినిర్వహణ మరిచి, కుటుంబ సమస్యలు, ప్రయాణంలో ప్రయాస సమస్యలతో ప్రభుత్వ లక్ష్యాన్ని అటకెక్కిస్తున్నారు.

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అభాసుపాలు..**

.ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రంలో 99రోజులపాటు నిర్వర్తిస్తున్న ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పంచాయతీ కార్యదర్శుల పనితీరుతో కూసుమంచి మండలంలో అభాసుపాలవుతుంది. పంచాయతీ కార్యదర్శులు తప్పకుండా కార్యక్రమంలో భాగంగా పాలుపంచుకోవాలని సూచిస్తుంటే, అందుకు విరుద్ధంగా వారువ్యవహరిస్తుంటే మండల అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ప్రగతి నివేదికను ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచిస్తుంటే వచ్చామా..వెళ్లామా...అన్నట్లు పంచాయతీ కార్యదర్శులు వ్యవహరిస్తుండడం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు కంకణం కట్టుకున్నట్లు ఉన్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

**సుదూర ప్రాంతాలనుంచి విధులకు హాజరు.**

.సాధారణ బదిలీలలో భాగంగా జిల్లాలోని వేరువేరు నియోజకవర్గాలలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు కూసుమంచి మండలానికి రావడం జరిగింది. వీరంతా విధులలో చేరిన నాడే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం సాక్షి గా మంత్రిని కలిసిననాడే స్పష్టంగా ఆదేశించారు ఎవరికి కేటాయించిన గ్రామంలో వారు నివాసం ఉంటూ గ్రామస్తులతో మమేకం కావాలన్నారు. నాడు అందరూ అంగీకరించి, నేడు ఒకటి రెండు గ్రామాలలో తప్ప, అనుసరిస్తున్న తీరు మాత్రం మంత్రిమాటకు విలువివ్వకుండా ఇష్టారీతిన వ్యవహరించడం విస్మయం కలిగిస్తుంది.

**అధికారుల సూచనలు బేఖాతరు..**

ఇటీవల కాలంలో మండలానికి ఎంపీడీవోగా నియమించబడిన తాటిపాముల జశ్వంత్ కుమార్, ఎంపీవో గా బాధ్యతలు స్వీకరించిన రాజారావు పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై పంచాయతీలకు నిధులు విడుదలవుతున్న నేపథ్యంలో ప్రతి రికార్డు పకడ్బందీగా ఉండాలని, ఏ ఒక్కరు విధుల పట్ల అలసత్వం వహించవద్దని, జిల్లా కలెక్టర్ సీరియస్ గా ఉన్నారని ఎవరైతే అలసత్వం వహిస్తారో వారిని కాపాడేందుకు ఏమీ ఉండదని, పంచాయతీలో నిర్వర్తించాల్సిన మీ పాత్రకు మీరే సూత్రధారులు అని స్పష్టమైన, సున్నితమైన హెచ్చరిక కూడా చేసినట్లు సమాచారం. అయినా తీరుమార్చుకోకుండా కొందరు కార్యదర్శులు తమ ఇష్టరాజ్యంగా ఉండడం అధికారుల ఆదేశాలు సైతం లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నారనేది స్పష్టం.







# ఢిల్లీ జంతర్ మంతర్ కార్యక్రమానికి హాజరైన అంబటి ఈశ్వర్

*ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ :*

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు, ఇండియన్ యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభానుచిబ్ పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిరెడ్డి శివ చరణ్ రెడ్డి గ ఆదేశాల మేరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద సోమవారం జరిగిన నిరసన కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు అంబటి ఈశ్వర్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ








ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు దోనాల్డ్ ట్రంప్ మధ్య కుదిరిన వ్యాపార ఒప్పందాలకు నిరసనగా ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు,దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా కుదుర్చుకున్న ఈ ఒప్పందాలు రైతులు, యువత, చిన్న వ్యాపారులు సాధారణ ప్రజల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాంతియుతంగా కొనసాగుతున్న ఈ నిరసనలను అణచివేయడానికి జాతీయ అధ్యక్షుడిని అరెస్టు చేసి జైలుకు పంపించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, నవీన్ అన్నారు,ప్రజల గొంతును నొక్కివేయాలనే ప్రయత్నాలు కొనసాగితే ప్రజలే తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన దేశ ఆర్థిక స్వావలంబన కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి యువకుడు కంకణబద్ధుడై పనిచేస్తాడని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల సాధన కోసం గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్, బాలగంగాధర్, ఆదర్శ్, హృదయ్ కిరణ్, బెల్లం సాయి తేజ,, చల్లగొండ్ల సాయి తేజ, యడ్లపల్లి తరుణ్ మరియు యువజన కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# పోటు లెనిన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ రేణుక చౌదరి

*కూసుమంచి, మార్చి 16 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోటు లెనిన్ తండ్రి పోటు పెద్ద సీతయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. కాగా విషయం తెలుసుకున్న ఎంపీ రేణుకా చౌదరి సోమవారం కేశవాపురం గ్రామంలోని పోటు లెనిన్ ఇంటికి వెళ్లి సీతయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పాల్గొన్నారు.



# యుద్ధంలో ఇరాన్ పైచేయి సాధిస్తుంది

**ప్రధాని మోడీ వైఖరి దేశాన్ని నష్టం చేకూరుస్తుంది**

**మారుమూల ప్రాంతాల్లో నేటికీ విద్యుత్ సరఫరా లేదు**

**విలేకరుల సమావేశంలో మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి**

**ఖమ్మం మార్చి 16 ప్రభాతవార్త:**

అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పై జరుగుతున్న యుద్ధంలో ఇరాన్ పై చెయ్యి సాధిస్తుందని, యుద్ధంలో ఇండియా వైఖరి ప్రధానంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్న చర్యలు దేశాన్ని నష్టం లోకి నెట్టే విధంగా ఉన్నాయని మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు. ఖమ్మంలోని సంజీవరెడ్డి భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తున్నాయని, ప్రతిపక్ష



పార్టీలకు సమాచారం లేకుండా తను ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, యుద్ధం అంశంలో తను తీసుకుంటున్న నిర్ణయాలు ఈ దేశాన్ని ఆశ్చర్యపరిచే విధంగా ఉన్నాయని ఇది మంచి పరిణామం కాదని పేర్కొన్నారు. పార్లమెంటు వ్యవహారాల అంశంలోనూ సక్రమంగా సభ కార్యక్రమాలు నిర్వర్తించలేక అబాసుపాలు అవుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణకు చెందిన కొన్ని గ్రామాలు ఆంధ్రాలో కలిశాయని, విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలను పరిష్కరించలేని దుస్థితిలో బిజెపి ప్రభుత్వం ఉందని ఆరోపించారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం చాలా చిన్న రాష్ట్రమని అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని, భద్రాచలం మారుమూల ప్రాంతాల్లో నేటికీ కూడా విద్యుత్ సరఫరా లేకపోవడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. ఈ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం జిల్లా ఆడబిడ్డగా ఈ జిల్లా అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలోజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ,నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీ నారాయణ, టి పి సి సి అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్,కొత్తగూడెం గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమంతరావు ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు షేక్ జలీల్ , వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,ముళ్ళపాటి సీతారాములు,కిలారి అనిల్ కుమార్, గజ్జి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాషా పరిజ్ఞానంతోనే భవిష్యత్తు.. భవితకు భరోసా ..

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**కొణిజర్ల మార్చి 16 ప్రభాత వార్త :**

ఉత్తమ బోధనతో కూడిన భాషా పరిజ్ఞానంతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు, భవితకు భరోసానిస్తుందని,ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు (దివ్యాంగులైన) అన్ని రకాలుగా శిక్షణ, సహకారం అందించి సాధారణ పిల్లలకు సమానంగా తీర్చిదిద్దడమే భవిత కేంద్రం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం నాడు వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. కొణిజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా మెరుగైన మౌలిక సదుపాయాలతో రూపొందించిన పురోగతి పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. వాల్, పెయింటింగ్, బలహీనమైన పిల్లలకు ఫిజియోథెరపీ, వినికిడి, స్పీచ్ థెరపీ మిషనరీ, కృత్రిమ పరికరాలతో అక్కడ విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ, వసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు మెరుగుపరచాలని, వివిధ బోధన ఉపకరణాలతో నాణ్యమైన విద్యను అందించి వారి మానసిక అభివృద్ధికి కృషి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కొణిజర్ల మండలం చిన్న మునగాల హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు, మూడవ తరగతి గదులలో విద్యార్థులు ఇంగ్లీషు అక్షరాలు, పదాల ఉచ్చారణను కలెక్టర్



చదివించారు. అదే ప్రాగణంలో ఉన్న ఆంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి, గర్భిణి మహిళలకు క్రమం తప్ప కుండా పౌష్టికాహారం, కోడిగుడ్లు అందించాలని సిబ్బందికి సూచించి, రికార్డు పుస్తకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా బోధన విధానం ద్వారా దివ్యాంగులైన పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. చిన్న వయసులోనే ఈ కేంద్రాల్లో చేర్పించడం ద్వారా తల్లిదండ్రుల అవసరం లేకుండా వారి పనులు వారే చేసుకునే స్థాయికి చేరుకుంటారని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ప్రభుత్వ అంధుల, బధిరుల పాఠశాల, భవిత కేంద్రాల్లోని దివ్యాంగులైన పిల్లల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నామని, కావాలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఆధునిక యంత్రాలు, వసతులతో వివిధ వైకల్యం కలిగిన శారీరకంగా బలహీనమైన వారికి ఫిజియోథెరపీ, మాటలు రాని వారికి స్పీచ్ థెరపి ఇప్పించడం, వినికిడి సక్రమంగా లేని పిల్లలకు వినికిడి పరికరాలు, ప్రత్యేకమైన బోధన ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.భవిత సెంటర్ లలో ప్రతిపాదించిన అభివృద్ధి పురోగతి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, దివ్యాంగ విద్యార్థులకు అనుకూలంగా భవిత సెంటర్లను తీర్చిదిద్దాలని తెలిపారు. అధికారులు అంగన్వాడీ, భవిత సెంటర్ ప్రభుత్వ అభివృద్ధి పనులు, భవనాలు, పాఠశాలల్లో కిచెన్ షెడ్, శౌచాలయాల నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షి ంచాలని అన్నారు.అదే విధంగా నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా గుత్తేదారులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. శిధిలావస్థ లో ఉన్న అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాల భవనాలను గుర్తించి వాటి స్థానంలో నూతనంగా మంజూరైన భవనాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఏ విషయంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, పాఠశాల ఆదనపు తరగతి గదులు నిర్మాణాల ఏర్పాటులో జాప్యం చేయకూడదని ఇదివరకే అనుమతులు ఇచ్చిన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భరోసాతో కూడిన భవిష్యత్తు, లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ ప్రవీణ్ కుమార్, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, కొణిజర్ల మండల విద్యాధికారి అబ్రహం, హెడ్ మాస్టర్ నాగమల్లేశ్వర రావు, ఏఈ సురేష్, సర్పంచ్ పూనాటి బాబురావు, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంకేర్ జిల్లాలో నక్సల్స్ డంప్ స్వాధీనం

**చర్ల, మార్చి16, (ప్రభాతవార్త)**

ఛత్తీస్ గడ్ లోని కాంకేర్ జిల్లాలో సోమవారం నక్సల్స్ డంప్ ను బలగాలు గుర్తించాయి. జిల్లా ఎస్పీ నిఖిల్ రఖేచా ఆదేశాలతో బీఎస్ ఎఫ్, డీ ఆర్ జీ సంయుక్త బలగాలు బీ ఎస్ ఎఫ్ రెండో కమాండర్ మనోజ్ కసానా నేతృత్వంలో కాంకేర్ నారాయణపూర్ జిల్లా సరిహద్దుల్లోని అడవుల్లో సెర్చింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో చోటేభే తియ పోలీస్ స్టేషన్ పరిధిలోని హపటోల బీనగుండా అడవుల్లో నక్సల్స్ డంప్ ను బలగాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నాయి. అందులో నుంచి నాలుగు ఐఈడి(ఇంప్రూవ్ వైజ్డ్ ఎక్స్ క్లూజివ్ డివైస్)లు, మందు పాతరలు తయారు చేసే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈ ప్రాంతంలో మావోయిస్టు స్మారక స్తూపాలను భద్రత బలగాలు గుర్తించి కూల్చివేసారు.ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం కూంబింగ్ కొనసాగుతోంది.



## ఫంక్షన్‌లో ఫోటో దిగుతుండగానే గుండెపోటుతో కుప్పకూలిన మహిళ...

**విషాదం నింపిన ఘటన**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:**

అందరితో కలివిడిగా ఉంటూ... సరదాగా కబుర్లు చెబుతూ...కుశల ప్రశ్నలతో ఆనందంగా... గడిపిన మహిళ అకస్మాత్తుగా మృతి చెందడంతో వారి కుటుంబాలలో విషా దశాయలు అలుముకున్నవి. ఎంతో ఆనందంగా స్నేహితురాలి గృహప్రవేశ శుభకార్యానికి వచ్చిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ బాగున్నావా అక్క... బాగున్నారా.. అంటూ చిరునవ్వుతో మాట్లాడిన ఆమె క్షణంలోనే ఈ లోకాన్ని విడిచి వెళుతుందని ఏ ఒక్కరూ ఊహించి ఉండరు. కనీసం నాలుగు పదుల వయస్సు కూడా దాటని సదరు మహిళ ఈ లోకాన్ని విడిచి వెళ్లిందంటే ఆ శుభకార్యానికి హాజరైన ఏ ఒక్కరికి నమ్మశక్యంగా లేదు. ఈవిషాద ఘటన ఆదివారం మధ్యాహ్నం ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ లో చోటుచేసుకుంది .. ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతంలో నివసిస్తున్న తుంగపల్లి సుస్మిత (40) ఉదయాన్నే చర్చి కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చి ప్రార్థనలో పాల్గొని తిరిగి ఇంటికి వెళ్లి ఆ వెంటనే మధ్యాహ్న సమయంలో తన స్నేహితురాలు నూతన గృహప్రవేశ ఫంక్షన్కు హాజరైంది. ఫంక్షన్లో వేదిక పైన స్నేహితురాలు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఫోటో దిగుతుండగా ఒక్కసారిగా గుండెపోటు తో కుప్పకూలింది. వెంటనే బంధువులు సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో పలు కుటుంబాలలో విషాదం అలుముకుంది. మృతురాలికి భర్త,ఒక కుమారుడు ఉన్నారు.

## కుదుటపడుతున్న తమ్మినేని ఆరోగ్యంఆందోళన వద్దు...

**పార్టీ శ్రేణులకు సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :**



సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోగ్య స్థితిగతులు మెరుగువుతున్నాయి. రెండు రోజుల క్రితం ఆయన ఆరోగ్య పరిస్థితులు క్షీణించడంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఐసీయూ లో ఉంచి చికిత్స అందిస్తున్న వైద్యులు సోమవారం ఆయన్ను కాజువాలిటిలోకి మార్చారు. ఊపిరితిత్తుల సమస్య , మూత్రపిండాల్లో క్రియాటిన్ లెవెల్స్ పెరగడం, రెండుసార్లు గుండెపోటుకు గురికావడం తదితర అనారోగ్య కారణాలతో ఆయన్ను కుటుంబసభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య చికిత్సల అనంతరం ఆయన కోలుకుంటున్నారు. కావున పార్టీ శ్రేణులు ఆందోళన చెందవద్దని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సూచించారు. ఆక్సిజన్ తీసుకోవడం మెరుగయ్యాక మరో రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసే అవకాశం ఉందని తెలిపారు. తమ్మినేని వీరభద్రాన్ని ...నున్నా నాగేశ్వరరావు తో పాటు సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, అన్నవరపు కనకయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి, నాయకులు వీరబాబు తదితరులు పరామర్శించారు.

## ఇరాన్‌పై యుద్ధం ఆపాలి

**- పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి**

**- సీపీఐ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్‌లో ధర్నా**

**ఇల్లందు అర్బన్, మార్చి 16, ప్రభాతవార్త:**

అమెరికా సామ్రాజ్యవాద ధోరణితో ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్‌పై సాగుతున్న యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో నిరసన ధర్నా నిర్వహించారు. అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణాన్ని సృష్టించి ప్రాణనష్టం కలిగిస్తున్న దేశాల వైఖరిని పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కే. సారయ్య మాట్లాడుతూ, యుద్ధాల కారణంగా ముడి చమురు ధరలు పెరిగాయనే నెపంతో దేశంలో గ్యాస్ ధరలను భారీగా పెంచడం అన్యాయమన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, అలాగే గ్యాస్ సరఫరాలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని




డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, బాస శ్రీనివాస్ తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు. ధర్నాలో నల్లి కొమరయ్య, సదానందం, రామ్మూర్తి, బాలు, వీరయ్య, సమ్మయ్య, బాసపాక రవి, మోజేష్, బంటు యాదగిరి, రామ్ దాస్, ఆకుల చంద్రరావు, రాము, తిరుమలరావు, ఇమ్రాన్, శరత్, బీరయ్య, రాజయ్య, మల్లయ్య, మామిడి రవి తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## పోదెం వీరయ్యను కలిసిన ఇల్లందు చైర్‌పర్సన్ కిరణ్ మిత్ర డానియల్

**ఇల్లందు, మార్చి 16, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, మాజీ డీసీసీ అధ్యక్షుడు పోదెం వీరయ్యను ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ సోమవారం భద్రాచలంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల ఇల్లందు మున్సిపల్ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన దొడ్డ కిరణ్ మిత్ర డానియల్‌ను పోదెం వీరయ్య శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఇల్లందు పట్టణ అభివృద్ధికి తన ఆశీస్సులు ఎల్లప్పుడూ




ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, మున్సిపల్ పరిధిలోని వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాలిపల్లి స్వరూపతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్ మహమ్మద్, జాన్ బీ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**రుద్రంపూర్, మార్చి 16 ప్రభాతవార్త:**

రాజ్ మహమ్మద్ జాన్ బీ ట్రస్ట్ ప్రెసిడెంట్ పాషా జునేద్ ఆధ్వర్యంలో లక్ష్మీ మ్రదేవిపల్లి మండలం దూదియా తండా సర్పంచ్ బానోత్ రమేష్, ఉపసర్పంచ్ గుగులోత్ నరేష్ సహకారంతో సోమవారం శరత్ మ్యాక్సి విజన్ వరంగల్, హైదరాబాద్ సౌజన్యం తో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాజ్ మహమ్మద్ జాన్బీ ట్రస్ట్ ద్వారా ఏజెన్సీ గ్రామాలలో విద్యా ,ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు చోరువా తీసుకొని అత్యధికంగా గ్రామస్తులను వచ్చేవిధంగా అవగాహన కల్పించి ప్రజలందరూ కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు వారిని అభినందించడం జరగింది .సర్పంచ్,ఉపసర్పంచి



మాట్లాడుతూ రాజ్ మహమ్మద్ జాన్ బీ ట్రస్ట్ ద్వారా మొదటి సారి ఇంత మంచి కార్యక్రమము మా గ్రామం లో ఏర్పాటు చేసి నందులకు హాస్పిటల్ సిబ్బంది కి,ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ నరేష్ ,ఆర్ .కె ఫోటోగ్రఫీ రామకృష్ణ, ఐఎన్టీయూసి నాయకులు పోషం శ్రీనివాస్,ఈశ్వర్, దిలీప్ , పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, గ్రామస్థులు ధన్సింగ్,బాలు సింగ్, లక్ష మ్ర, లాలూ,శ్రీను,అనిల్,జగదీష్ మ్యాక్సీ విజన్ సిబ్బంది డాక్టర్ దేవేందర్ కండే ,శ్రీకాంత్ తాళ్లూరి ,ఖాజా పాషా స్టాఫ్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ హీరో అవార్డు అందుకున్న మొక్కల వెంకటయ్య

**కొత్తగూడెం టౌన్, మార్చి 16 ప్రభాతవార్త:**

గత నాలుగు దశాబ్దాలుగా మొక్కలను పెంచుతూ ఉచితంగా పెంచుతూ పర్యావరణానికి పాటుపడుతున్న మొక్కల వెంకటయ్య ఆదివారం రాత్రి హైదరాబాద్ నార్సింగ్ లోనీ ఓమ్ కన్వెన్షన్ హాల్లో "టాప్ హండ్రెడ్ సోషల్ హీరో" అవార్డును అందుకున్నారు నిర్వి ఆర్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ 100 మంది సోషల్ హీరోలను ఎంపిక చేసింది. దానిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఈ అవార్డును వెంకటయ్య కు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు వెంకటయ్య ప్రకృతి సేవలను కొనియాడారు. అవార్డును అందజేసిన వారిలో నిర్వి ఆర్ట్స్ చైర్మన్ హెచ్ శివప్రసాద్ రెడ్డి, హైకోర్టు జడ్జి రామకృష్ణారెడ్డి, ఐపీఎస్ అధికారి ప్రమోద్ కుమార్, పద్మ (దక్కన్ కెమికల్ చైర్మన్), క్రాంతి(వసుధ ఫౌండేషన్), శ్వేత( ఫ్రెండ్లీ వెల్ఫేర్ అసోసియేషన్), బిజెపి ఎంపీ లక్ష్మ ణ్, మొదలగు ప్రముఖుల చేతుల మీదుగా వెంకటయ్య కు అవార్డు, రివార్డులను అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు.




## కార్పొరేషన్లో హోర్డింగులకు అనుమతి ఇవ్వొద్దు

**- చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్కు ఫిర్యాదు..**

**కొత్తగూడెం టౌన్, మార్చి 16 ప్రభాతవార్త:**



కొత్తగూడెం, పాల్వంచ కార్పొరేషన్ పరిధిలో ఇష్టానుసారం ప్రభుత్వ ఆదేశాలను బేకాతరు చేస్తూ రోడ్ల పక్కన ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ వేసిన అక్రమ హోర్డింగ్ లను ప్రకటన బోర్డులను వెంటనే తొలగించాలని ప్రజల ప్రాణాలకు ఇబ్బంది హాని జరగకుండా చూడాలని కొత్తగూడెం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇమంది ఉదయ్ కుమార్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ అంకిత్ కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ను వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంటనే ప్రకటన బోర్డులను అన్నిటిని తొలగించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇమంది ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రకటన బోర్డులు పెట్టరాదని గతంలోనే 2020 జూలై 4వ తేదీన తెలంగాణ మున్సిపల్ శాఖ జీవోను జారీ చేసిందని తెలిపారు. ఈ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త ప్రకటన బోర్డులకు అనుమతి ఇవ్వరాదని గతంలోనే ఇచ్చిన ప్రకటన బోర్డులకు అనుమతి పొడిగించరాదని స్పష్టంగా తెలిపారు. కానీ మున్సిపల్ అథారిటీ ఆదేశాలను తుంగలో తొక్కి ఇప్పటికే పాల్వంచలో దాదాపు మూడేళ్ల నుంచి బోర్డులకు అనధికార అనుమతులు ఇస్తూ వచ్చారు ఈ నేపథ్యంలో కొత్తగూడెంలో సైతం ఎట్టి అనుమతులు లేకుండా బోర్డులు ఏర్పాటు చేసుకునే వీలు కల్పిస్తూ మున్సిపల్ శాఖ నిబంధనలను అధికారులు తుంగలో తొక్కారు. దీనిపై రెండు వారాల క్రితమే కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఎటువంటి చర్యలు లేకపోవడంతో మరల 16వ తేదీ సోమవారం నాడు కలెక్టర్ కి విజ్ఞప్తి చేయడంతో వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ను ఆదేశించారు.

## సిఆర్‌పిల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రాల్లో నిరసనలు

**పాల్వంచ టౌన్,మర్చి 16,ప్రభాతవార్త :**




తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం (మార్చి 16) జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ చేపట్టిన మూడు దశల పోరాటంలో భాగంగా ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సి ఆర్ పి లను స్కూల్ అసిస్టెంట్ కేడర్‌గా గుర్తించి స్కూల్ అసిస్టెంట్ బేసిక్ పే ఇవ్వాలని ప్రధాన డిమాండ్‌గా పేర్కొన్నారు. ఈ డిమాండ్‌ను టీఎస్ యుటిఎఫ్ సంఘం గుర్తించి పోరాటం చేయడం సానుకూల పరిణామమని తెలిపారు. ఇతర ఉపాధ్యాయ సంఘాలు, అధికారులు,ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యలు వెళ్లేలా ప్రతి సి ఆర్ పి నిరసనలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే సి ఆర్ పి లను క్లస్టర్ రిసోర్స్ టీచర్స్‌గా పేరు మార్చాలని,ప్రతి నెల రూ.5000 ట్రావెలింగ్ అలవెన్స్ ఇవ్వాలని, డీఎస్సీ,ఇతర ఉపాధ్యాయ నియామకాలలో 30 శాతం వెయిటేజీ కల్పించాలని, పని భారాన్ని తగ్గించేందుకు కాంప్లెక్స్‌ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో ప్లే కార్డులు ప్రదర్శిస్తూ జిల్లా స్థాయి నిరసన ప్రదర్శనలను విజయవంతం చేయాలని సి ఆర్ పి లకు సంఘం నాయకత్వం విజ్ఞప్తి చేసింది.

## మాకు ప్రాణహాని ఉంది...

**- రక్షణ కల్పించాలని బాధితురాలి వేడుకోలు...**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కలిసి వినతి...**

**కొత్తగూడెం క్రైమ్, మార్చి 16 ప్రభాతవార్త:**

తన భర్త మరణం వెనుక ఉన్న అసలు నిజాలను వెలికి తీయాలని భార్య సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజును ఆశ్రయించింది. తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకుంటూ తన ముగ్గురు చిన్నారులతో బతుకు పోరాటం చేస్తోందని, తమకు రక్షణ కల్పించాలని వేడుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం గ్రామంలో ఒక కుటుంబం భయాందోళనల మధ్య రోజులు గడుపుతోంది. రాజస్థాన్ రాష్ట్రంలోని ధోల్పూర్ గ్రామానికి చెందిన రామనాథ్(36) ఉపాధి కోసం దశాబ్దం క్రితం కుటుంబంతో కలిసి తెలంగాణకు వచ్చాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సమితి సింగారం గ్రామంలో చిన్న చిన్న పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగించేవాడు. కానీ కుటుంబం సాదాసీదా జీవితం గడుపుతున్న సమయంలోనే అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయని రామనాథ్ భార్య గుడ్డి ఆరోపిస్తోంది. వడ్డీ వ్యాపారం చేసే మహిళ తమ ఇంటిని రూ.20 లక్షలకు కొనుగోలు చేశామని చెబుతూ ఇల్లు ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారని ఆమె ఆరోపిస్తోంది. అయితే భర్త జీవించి ఉన్న సమయంలో ఇల్లు అమ్మకం గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని, ఎటువంటి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగలేదని ఆమె స్పష్టం చేసింది. తనకు తెలిసిన మేరకు తన భర్త వడ్డీ వ్యాపారం చేసే మహిళ వద్ద నుంచి కేవలం రూ.3 లక్షలు మాత్రమే అప్పుగా తీసుకుని తిరిగి చెల్లించారని తెలిపింది. అయినప్పటికీ రూ.20 లక్షలకు ఇల్లు కొనుగోలు చేశామని చెబుతూ నకిలీ పత్రాలు చూపిస్తున్నారని ఆమె ఆరోపించింది. ఈ పత్రాల ఆధారంగా తమ కుటుంబాన్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొంది. అంతేకాకుండా ఇల్లు ఖాళీ చేయకపోతే చంపేస్తామని బెదిరింపులు వస్తున్నాయని, కొంతమంది వ్యక్తులు కలిసి తరచూ ఇంటికి వచ్చి మానసికంగా వేధిస్తున్నారని బాధితురాలు తెలిపింది. ఈ పరిస్థితుల్లో తన చిన్న పిల్లల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ పోలీసు రక్షణ కల్పించాలని ఆమె వినతిపత్రంలో కోరింది.

# కేజీబీవీ, యుఆర్ఎస్,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**-టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.మురళీమోహన్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల ఉపాధ్యాయులు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయుల సమగ్ర శిక్ష ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కారం కోసం టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో దశలవారి ఆందోళన లో భాగంగా సోమవారం భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రాంతీయ కార్యాలయం నుంచి బస్టాండ్ మీదుగా అంబేద్కర్ సెంటర్లో ఉన్నటువంటి మహనీయుల విగ్రహాల వరకు పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహించి, సబ్ కలెక్టర్ భద్రాచలంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.మురళీమోహన్ మాట్లాడుతూ ..బాలికల పాఠశాలలో అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ ఉద్యోగ భద్రత లేకుండా



ఉన్నారని, కాంట్రాక్ట్ పద్ధతిలో అనేక సంవత్సరాలు పనిచేస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేదని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేజీబీవీ టిఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ వారి పని చేస్తున్న పోస్ట్ కనీస వేతనం చెల్లించాలని, కేజీబీవీ ఎస్ఓ లను ప్రిన్సిపల్ గా పిజిసిఆర్టి లను జూనియర్ లెక్చరర్స్ గా సిఆర్టి లను సిఆర్టి లను స్కూల్ అసిస్టెంట్ గా పిఈటి లను ఫిజికల్ డైరెక్టర్లుగా గుర్తించి ఆ పోస్ట్ యొక్క బేసిక్ పేరు ఇవ్వాలని, కేజీబీవీ యుఆర్ఎస్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, హాస్టల్ నిర్వహణ కోసం కేర్ టేకర్లను నియమించాలని, సిఆర్టి లను పిజిసిఆర్టి లను నైట్ డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలని, డీఎస్సీ నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని, స్వల్ప కారణాలతో ఉద్యోగులు తొలగింపును మానుకోవాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ ర్యాలీలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, శైలజ,విజయ్ కుమార్, జిల్లా మహిళా కార్యదర్శి చిన్నక్క, పూర్వ జిల్లా అధ్యక్షులు ఏవి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్, ఐటీడీఏ సబ్ కమిటీ కన్వీనర్ బాలు,భద్రాచలం అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పిఎస్వి ప్రసాద్ బాబు, దుమ్ముగూడెం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, భద్రాచలం కోశాధికారి ఆశాలత, భద్రాచలం మండల కార్యదర్శి బి.బాలాజీ ఉపాధ్యక్షులు తరుణ్ కుమార్, ఎఫ్ డబ్ల్యూ కన్వీనర్ సైదులు, మండల కార్యదర్శి కె .నాగలక్ష్మి, నాలుగు మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు , దుమ్ముగూడెం ఉపాధ్యక్షులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమర్పించిన ధరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం

**-తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాచలం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినదని తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భద్రాచలం రెవెన్యూ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎలక్ట్రికల్, రెవిన్యూ శాఖ మరియు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అర్జీలు (03) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా సమస్యలు పరిష్కారం కొరకు ఆయా శాఖలకు పంపించడం జరిగిందని, రెవెన్యూ శాఖకు



సంబంధించిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయడం జరిగిందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలు పరిష్కారం దిశగా విచారణ జరిపి దరఖాస్తుదారినికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. ఇకనుండి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖలలో ఏవైనా సమస్యలు ఉంటే మధ్య దళారులను ఎవరిని నమ్మకుండా నేరుగా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని, మండల స్థాయి అధికారులు ప్రజావాణి యందు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, విద్యుత్ శాఖ, ఐకెపి, వైద్య శాఖ, ఎంపీడీవో కార్యాలయంనకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎం భారతి డిప్యూటేషన్ రద్దు

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని కే.రేగుబల్లి 2 ఆశ్రమ పాఠశాల లో హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్న భారతి డిప్యూటేషన్ ను భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ సోమవారం రద్దు చేశారు ఇటీవల ఆశ్రమ పాఠశాలలోని ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది హెచ్ఎం వేధింపుల వల్ల తమ కుమార్తె ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని విద్యార్థిని తల్లిదండ్రులు ఐటిడిఏ పిఓ కు ఫిర్యాదు చేశారు దీంతో విచారణ చేపట్టిన అధికారులు పాఠశాల హెచ్ఎం భారతి డిప్యూటేషన్ రద్దుచేసి ఆమె గతంలో విధులు నిర్వహించిన కే రేగుబల్లి 1 ఆశ్రమ పాఠశాలకు బదిలీ చేశారు అలాగే కే రేగుబల్లి 2 ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం కు షోకాజ్ నోటీసును జారీ చేశారు.

# హెచ్ టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ

**కొత్తగూడెం ఎస్ఈ మహేందర్ స్పష్టం**

కొత్తగూడెం, మార్చి 16 ప్రభాతవార్త:

వినియోగదారుల హెచ్.టి. 11కేవీ, 33కేవీ ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు సింగిల్ విండో ద్వారా 29 హెచ్.టి. 11కేవీ, 33కేవీ సర్వీసులు మంజూరు చేశామని చెప్పారు. హెచ్.టి. 11కేవీ, 33కేవీ, ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం, మరింత సరళీకృతం అయ్యిందని చెప్పారు. హెచ్.టి. మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా 11 కేవీ వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏ.డి.ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని, అలాగే 33 కేవీ వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి.ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు. ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారులు టీజీఎన్పిడిసిఎల్ పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో హెచ్టి దరఖాస్తులు( టీజీ ఐపాస్ లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ ఉత్పన్నమవుతుంది. అలా వచ్చిన కొత్త దరఖాస్తులు సంబంధిత సర్కిల్‌లో డాష్ బోర్డులో కనిపిస్తుంది. ప్రతిరోజూ ఏడిఈ/కమర్షియల్ అధికారులు డాష్ బోర్డుని మానిటర్ చేస్తూ ఉంటారు. 11కేవీ వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ ఉంటె రెండు రోజుల్లో అప్‌లోడ్ చేయబడుతుంది. వివిధ కారణాల వల్ల సాధ్యపడకపోతే, 2 రోజులలోపు ఆ సూచనలు వినియోగదారునికి ఎస్ఎంఎస్ రూపేణా పంపబడుతుంది. అలాగే 33 కేవీ, ఆపై వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి వాటికీ కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు పొందుపరచిన సమయానుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సింగిల్ విండో వ్యవస్థ వలన త్వరిత గతిన సర్వీసులు మంజూరు అవుతాయని, ప్రతి సారి ఆఫీసులకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని అన్నారు. దీని వలన అత్యంత పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారులు దరఖాస్తుల స్థితి గతులను ఎప్పటి కప్పుడు ఎస్ఎంఎస్ రూపేణా సమాచారం పంపబడుతుందని వివరించారు.

# గ్యాస్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

చర్ల, ప్రభాతవార్త :

గ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టాలని సిపిఐ డిమాండ్ చేస్తూ చర్ల లోని అంబేద్కర్ సెంటర్లో ఆ సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి వెంకటేశ్వర రావు మాట్లాడారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వ వైఖరి వల్లే గ్యాస్ కొరత ఏర్పడిందని ఆక్షేపించారు. ఇరాన్ పై యుద్ధాన్ని ఆపాలన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్లే గ్యాస్ ధరలు పెరిగాయన్నారు. గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడానికి భాజపా బాధ్యత వహించాలన్నారు. జిల్లా నాయకుడు అడ్డగర్ల తాతాజీ , మండల కార్యదర్శి నూపా పోతయ్య, కోటి ముత్యాలరవు తదిత రులు పాల్గొన్నారు.



# ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన దుమ్ముగూడెం మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పరశురాం పరివార్ రాజశేఖర్‌కు బెస్ట్ సర్వీసు సొసైటీ అవార్డు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

సారపాక కు చెందిన పరశురాం పరివార్ హిందూ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్‌కు బెస్ట్ సర్వీసు సొసైటీ నేషనల్ అవార్డు తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ బహుజన సాహిత్య అకాడమీ (బియస్ఏ) జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఫిబ్రవరి లో తాము చేసిన సేవలకు గాను మొదటి అవార్డు హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీసు వారి నుండి సేవారత్న అవార్డు పొందాను, ఇప్పుడు రెండో అవార్డు బెస్ట్ సర్వీసు సొసైటీ నేషనల్ అవార్డు ను బహుజన సాహిత్య అకాడమీ వారి చేతుల మీదుగా తీసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.గత ఎనిమిది సంవత్సరాలుగా తాము చేస్తున్న సేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేసిన బహుజన సాహిత్య అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు బాధ్యత గౌరవంతో పాటు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రోత్సాహం కల్పించిందని ఉన్నారు.

